వన మహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి

- నేడు జిల్లాల్లో ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమం... మంత్రి కొండా సురేఖ
- మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి
- ఖమ్మం జిల్లాలో 31.30 లక్షల లక్ష్యానికి గాను 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యం
- ఆగస్టు 25న మంగళవారం ఖమ్మం జిల్లాలో ఒకే రోజు లక్ష మొక్కలు నాటేలా కార్యాచరణ

ఖమ్మం, ఆగస్టు -24 (పోలీస్ నిఘా)

రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం భారీ స్థాయిలో మొక్కలు నాటే ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను, డిఎఫ్ఓ లను ఆదేశించారు. వన మహోత్సవ కార్యక్రమంపై సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఎఫ్ఓలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటి వరకు 9.06 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. తక్కువ ప్రగతి సాధించిన జిల్లాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మేడ్చల్ జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 9 శాతం లక్ష్యం మాత్రమే పూర్తయిందని, హెచ్ఎండీఏ, సూర్యాపేట, 3 గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లు, సంగారెడ్డి ప్రాంతాల్లో 50 శాతం కంటే తక్కువ లక్ష్యం పూర్తయిందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో లక్ష్య సాధనకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వేగంగా మొక్కలు నాటాలని ఆదేశించారు. వన మహోత్సవంలో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. మొక్కల మనుగడ శాతం అధికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వెంటనే వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటాలని అన్నారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల పరిస్థితిపై ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

సెప్టెంబర్ చివరి నాటికి

ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా వినియోగించుకొని పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. సెప్టెంబర్ చివరి నాటికి అన్ని లక్ష్యాలను పూర్తి చేసేలా కలెక్టర్లు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా ఆగస్టు 25న మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో భారీ స్థాయిలో సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. మంగళవారం నిర్వహించే సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా జిల్లాలో చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాలపై ప్రజలకు మంచి సందేశం వెళ్లేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో 67 శాతం లక్ష్యం పూర్తి

జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద 31.30 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు సుమారు 20.90 లక్షల మొక్కలు నాటి 67 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు మంత్రి సూచనల మేరకు మంగళవారం జిల్లాలో భారీ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 2 లక్షలకు పైగా గుంతలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మంగళవారం ఒకే రోజు 1 లక్ష మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని, ఖమ్మం నుంచి వ్యవసాయ శాఖ మంత్రి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మండల, గ్రామ స్థాయిల్లో కూడా ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పాఠశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ మంగళవారం 1 లక్ష మొక్కలు నాటే లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని ఆదేశించారు. మండలాల వారీగా స్పష్టమైన లక్ష్యాలు కేటాయించి, ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించాలని డిఎఫ్ఓకు సూచించారు. కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, అన్ని వర్గాల ప్రజలను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డీఆర్‌డీఓ బి. శిరీష, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు

ఖమ్మం, వుదయం బ్యూరో ఆగస్టు- 24

ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. వేంనూరు మండలం లింగపాలెం ఎస్సి కాలనీ వాసులు గ్రామపంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా కొంతమంది కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టుట కొరకు గ్రామ పంచాయతీ రోడ్డు ఇరువైపుల డ్రైనేజీ లను పూడ్చివేశారని, డ్రైన్ లో అక్రమంగా బోరు వేసారని, ఈ పరిస్థితులకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం వైఎస్సార్ నగర్ కాలనీ కు చెందిన కాలనీ వాసులు అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమించేందుకు ఆగస్టు 23న అర్ధరాత్రి సేవా లాల్ విగ్రహం పెట్టడం జరిగిందని, గొడవలు అయ్యే అవకాశం ఉన్నదని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు . వైరా మండలం గన్నవరం గ్రామానికి చెందిన అశోక్ తాను ఆధార్ ఆపరేటర్ సూపర్వైజర్ పరీక్షలో ఉత్తీర్ణుడై ఉన్నానని, తనకు ఆధార్ సేవలు అందించేందుకు వీలుగా అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈడీఎం కు రాస్తూ పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

సమస్యల సుడిగుండంలో సూర్యాపేట మున్సిపాలిటీ

- 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలి
- కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్
- కలెక్టర్ కు వినతి

సూర్యాపేట, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి):

సూర్యాపేట మున్సిపాలిటీ సమస్యల సుడిగుండంలో చిక్కుకుందని, దాని అభివృద్ధికి 500 కోట్ల రూపాయల బడ్జెట్ ను వెంటనే కేటాయించాలని ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 2 నుండి ఆగస్టు 20 వరకు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన పాదయాత్రలో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటిని పరిష్కరించాలని కోరుతూ ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ... పట్టణంలో అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలువల్లో పూడిక తీయక పోవడంతో అనేక వార్డుల్లో మురుగునీరు రోడ్లపైకి చేరి దుర్గంధం వెదజల్లుతోందన్నారు. ఫాగింగ్ చేయకపోవడంతో ప్రజలు మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక వార్డుల్లో తాగునీరు, వాడకం నీరు సరిగా అందడం లేదని, చిన్న వ్యాపారులకు సరైన స్థలాలు లేక నష్టపోతున్నారని, వారికి స్థలాలు కేటాయించాలన్నారు. పట్టణం చుట్టూ నీటి వసతులు ఉన్నా వాటిని వినియోగంలోకి తేకపోవడంతో తాగు, సాగునీటికి ఇబ్బందులు వస్తున్నాయని, పట్టణ పరిసర చెరువులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలి. 60 ఫీట్ రోడ్డు – కలెక్టరేట్ రోడ్డును కలుపుతూ హైటెక్ బస్ స్టాండ్ వద్ద అండర్ పాస్ నిర్మించాలి. కొత్త బస్టాండ్ నుండి ఇమ్మాపురం ఫ్లైఓవర్ వరకు, గాంధీ బొమ్మ నుండి కుసుమవారి గూడెం వరకు రోడ్లను నాలుగు లైన్లుగా విస్తరించాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. ప్రజాధనంతో నిర్మించి నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలి. మున్సిపాలిటీ సిబ్బందికి, ప్రభుత్వ కార్యాలయాలకు మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సమస్యలు పెరుగుతున్నాయని, వీధి లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణంలో పారదర్శకత పాటించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, టీయూసీఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసయ్య, జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు అండగా ఉంటాం

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి
- పాడి రైతుల సహకార సంఘం ప్రారంభోత్సవం

చిలుకూరు ఆగస్టు 24:(వుదయం)

మండల కేంద్రం లో గ్రామీణ ప్రాంతాల రైతుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నాబార్డ్ సౌజన్యంతో మండలంలో 'ఏర్పాటు చేసిన భానుపురి డైరీ రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లిమిటెడ్ (ఎఫ్ పి ఓ) కార్యాలయం ను స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నాబార్డ్ డిడియం రవీందర్ నాయక్ ల తో సోమవారం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ,పాడి రైతులందరూ ఈ సంస్థలో సభ్యులుగా చేరి నాబార్డ్ అందించే రాయితీలు, సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రైతులు అభివృద్ధి చెందాలని కోరారు. పాడి రైతులకు ఎటువంటి సహకారం అందించాలన్న గాని ఎల్లప్పుడు ప్రభుత్వ నుండి సహాయం అందించుటకు నేను సిద్ధంగా ఉంటానని రైతులకు భరోసా ఇచ్చారు,పాలను వివిధ ఉత్పత్తులుగా మార్చి విక్రయించడం ద్వారా రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆమె వివరించారు. డీడియం రవీంద్ర నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రైతుల అభివృద్ధి లక్ష్యంగా మండలంలో రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘాన్ని ఎఫ్ పి ఓ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఏ డి డాక్టర్ పి.పెంటయ్య, పశు వైద్యాధికారి కె.వీరారెడ్డి ఐఆర్డీఎన్ (ఎన్జీవో) వ్యవస్థాపకులు వాడపల్లి రమేష్ సర్పంచ్ కొల్లు పులమ్మ నాగయ్య, తహసీల్దార్ ధ్రువ కుమార్ ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు సీఈవో అఖిల్ రెడ్డి, చైర్మన్ కొడారు రాము, డైరెక్టర్లు కందుకూరి కృష్ణమూర్తి, నెల్లూరి నాగేశ్వరరావు, మాతంగి వీరస్వామి, ఉబ్బపల్లి మంగమ్మ, పులగం ప్రభాకర్, శిరీష, స్వాతి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ,నాయకులు మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకన్న, ప్రధాన కార్యదర్శి పెండ్రతి హనుమంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ సౌండ్ మియా, నాయకులు కొల్లు నాగయ్య, పొందురి రమేష్, గంగిరెడ్డి నాగిరెడ్డి, యడవల్లి పుల్లారావు,కోల గురుస్వామి, అల్ల కాని వెంకటయ్య,గుండు వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బస్తాల మాయంపై మార్కెట్ కమిటీ వివరణ

చండూరు,ఆగస్టు 24(వుదయం)

చండూరు వ్యవసాయ మార్కెట్‌యార్డులో ధాన్యం బస్తాలు మాయమైన ఘటనపై మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ సోమవారం చండూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం బస్తాలు మాయమైన విషయం తమకు ఆగస్టు 22న తెలిసిందన్నారు. మార్కెట్‌యార్డులో సుమారు 280 క్వింటాళ్ల ధాన్యం మాత్రమే మాయమైనట్లు తెలిపారు. మార్కెట్‌లో పనిచేస్తున్న లైసెన్స్‌డ్ చిరుధాన్య వ్యాపారి నాగిళ్ల ఆంజనేయులు నకిలీ తాళం చెవితో తాళం తీసి ధాన్యాన్ని తరలించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.మార్కెట్ కమిటీ కార్యదర్శి జానయ్య మాట్లాడుతూ.. తాము జూన్ 1న విధుల్లో చేరినట్లు తెలిపారు. ధాన్యం మాయమైన విషయం తెలియగానే సంబంధిత మిల్లర్‌ను రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. అనంతరం వెంటనే పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయించినట్లు పేర్కొన్నారు.విలేకరులు మార్కెట్‌యార్డులో సీసీ కెమెరాలు, వాచ్‌మెన్ భద్రతపై ప్రశ్నించగా.. రానున్న మార్కెట్ కమిటీ తీర్మానంలో సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

ఎస్ఐఆర్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభల

సూర్యాపేట, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి):

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ... జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, అనామలీస్ గా గుర్తించిన ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు, వార్డు పరిధిలో వార్డు సభలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సభల్లో ఓటర్ల జాబితాలోని పేర్లను చదివి వినిపించి, ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే గుర్తించి సరిచేసేలా చర్యలు చేపట్టాలని, గ్రామ, వార్డు సభల నిర్వహణపై ప్రజలకు ముందుగానే విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని, బీఎల్ఓలు తప్పనిసరిగా ఈ సభల్లో పాల్గొనాలని సూచించారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు సభల వద్ద ఫారం–6, ఫారం–7, ఫారం–8 తదితర దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలోని పేర్లను చదివి వినిపించాలని, సభల ఫొటోలు, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హులు లేదా తప్పులుగా నమోదైన పేర్లను నిబంధనల ప్రకారం పరిశీలించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్ఓ ప్రేమ్ రాజ్, సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్, సి సెక్షన్ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

కోదాడ మీదుగానే బుల్లెట్ ట్రైన్ వెళ్లాలి

- భవిష్యత్ తరాల ప్రయోజనాల కోసం అలైన్‌మెంట్ మార్చవద్దు : బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ ,ఆగస్టు 24(వుదయం)

హైదరాబాద్–అమరావతి–చెన్నై ప్రతిపాదిత హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్‌ను గతంలో ప్రతిపాదించిన విధంగానే సూర్యాపేట–కోదాడ మీదుగా నడపాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. కోదాడ పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బుల్లెట్ ట్రైన్ కోదాడ మీదుగా వెళ్లడం ప్రజల ఆకాంక్ష మాత్రమే కాకుండా భవిష్యత్ తరాల అవసరమన్నారు. కోదాడలో పరిశ్రమలు, విద్యాసంస్థలు, వ్యాపార కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో మెరుగైన రైలు రవాణా ఎంతో అవసరమని తెలిపారు.అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, వ్యాపారులు, యువత ఐక్యంగా ముందుకు వచ్చి కోదాడ మీదుగా హైస్పీడ్ రైలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

బోరు మోటారు ఏర్పాటు

మండల విద్యాధికారి ఎన్ జి శివకుమార్

చిలుకూరు, ఆగస్టు 24

మండల లోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు మండల విద్యాధికారి ఎన్.జి. శివకుమారి ఆధ్వర్యంలో, బోరు వేయించి మోటారు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో, ఉపాధ్యాయులు టి.వై.ఎల్.ఎన్. స్వామి, ఐ. రామాంజలి దేవి, చందా రాములు, డి. వెంకట్ రెడ్డి, ఎస్. అరుంధతి, ఎన్. పరిమళమ్మ, కె. వెంకన్న, కదిర బ్రహ్మారెడ్డి, ఏవీపీసీ చైర్మన్ రాయబారపు వెంకటరమణతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సోమయ్య పుట్టినరోజు వేడుకలు

ఘనంగా సన్మానించిన శ్రీ వాసవి సేవా సమితి

సూర్యాపేట , ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

సమాజ సేవకులు, సూర్యాపేట శ్రీ వాసవి సేవా సమితి జిల్లా సభ్యులు, సీనియర్ సిటిజన్ మహంకాళి సోమయ్య పుట్టినరోజు వేడుక సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి సేవా సమితి కార్యాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ... మహంకాళి సోమయ్య సూర్యాపేట సీనియర్ సిటిజన్ లో ఎన్నో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్, మహంకాళి ప్రణీత్, సభ్యులు శ్రీరంగం రాము, పోలా లక్ష్మీ నారాయణ, తాటిశెట్టి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్కౌట్స్ తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ – 2026

యాదాద్రి భువనగిరి జిల్లా 24 ఆగస్టు 2026

పియం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరి వేదికగా తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ – 2026–27 (స్కౌట్స్) ఘనంగా ప్రారంభమైంది. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల శిబిరం ఆగస్టు 24 నుండి 26, 2026 వరకు కొనసాగనుంది. హైదరాబాద్ రీజియన్ కు చెందిన వివిధ కేంద్రీయ విద్యాలయాల స్కౌట్స్ ఈ శిబిరంలో పాల్గొంటున్నారు. అధికారిక ఉత్తర్వుల ప్రకారం కే.వి.ఎస్. హైదరాబాద్ రీజియన్ కు చెందిన తెలంగాణ రాష్ట్ర వివిధ కేంద్రీయ విద్యాలయాల స్కౌట్స్‌కు పియం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరిని వేదికగా నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ఎన్. శ్రీనివాసులు, ప్రిన్సిపాల్, పియం శ్రీ కేంద్రీయ విద్యాలయ నల్గొండ హాజరై స్కౌట్స్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. స్కౌటింగ్ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. వేదిక డైరెక్టర్‌గా శ్రీ ఎన్. చంద్ర మౌళి, ప్రిన్సిపాల్, పియం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరి శిబిర నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు. శిబిరానికి విచ్చేసిన స్కౌట్స్, ఎగ్జామినర్లు, ఎస్కార్ట్ టీచర్లు మరియు క్యాంప్ అధికారులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయం చేస్తున్నారు.

శిబిరానికి క్యాంప్ లీడర్ (LOC) శ్రీ ఆర్. జగన్మోహన్ రావు, ALT(S) నాయకత్వం వహిస్తున్నారు. అధికారిక వివరాల్లో భువనగిరి వేదికకు ఆయనను LOC గా పేర్కొన్నారు. వివిధ కేంద్రీయ విద్యాలయాల నుండి నియమించబడిన ఎగ్జామినర్లు కూడా శిబిరంలో పాల్గొని స్కౌట్స్ తృతీయ సోపాన్ నైపుణ్యాలను పరీక్షిస్తున్నారు. ఈ శిబిరంలో ఎగ్జామినర్లు, టెస్టింగ్ ఇన్‌చార్జీలు, ఎస్కార్ట్ టీచర్లు, స్కౌట్ మాస్టర్లు మరియు స్కౌట్స్ చురుకుగా పాల్గొంటున్నారు. శిబిరం సజావుగా సాగేందుకు పియం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరి బోధన మరియు బోధనేతర సిబ్బంది ఎంతో ఉత్సాహంతో పాల్గొంటూ వసతి, భోజనం, శుభ్రత, భద్రత, ప్రాంగణ ఏర్పాట్లు మరియు ఇతర అవసరమైన సౌకర్యాలను సమన్వయంతో అందిస్తున్నారు. ఈ తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ విద్యార్థుల్లో దేశభక్తి, సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు..

మానవత్వం చాటుకున్న బిఆర్ఎస్ నాయకత్వం

దివంగత కార్యకర్త కుటుంబానికి కొండంత అండ

చండూరు, ఆగస్టు 24 (వుదయం):

పార్టీకి అంకితభావంతో పనిచేసిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచి చండూరు మండల బిఆర్ఎస్ నాయకులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం బోడంగిపర్తి గ్రామానికి చెందిన గ్రామశాఖ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు, 7వ వార్డు మెంబర్ రేవెల్లి నరేష్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన సంగతి తెలిసిందే.పార్టీ అభివృద

లండన్ అసెంబ్లీలో 'చండూరు తెలియా రుమాల్'

- బ్రిటన్ పార్లమెంటు సదస్సులో మెరవనున్న నల్లగొండ చేనేత కళ
- రష్మి ఠాకూర్ ధరించనున్న ప్రత్యేక ఇక్కత్ వస్త్రాలు

చండూరు,ఆగస్టు 24 (వుదయం):

చేనేత వస్త్రాల తయారీలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన నల్లగొండ జిల్లా చండూరు ఇక్కత్ డిజైన్లకు అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం దక్కబోతోంది. త్వరలోనే బ్రిటన్ పార్లమెంటులో నిర్వహించబోయే ప్రత్యేక సదస్సులో చండూరు ఇక్కత్ ప్రాశస్త్యం మారుమోగనుంది. నేషనల్ హ్యాండ్లూమ్ బ్రాండ్ అంబాసిడర్, మిస్ ఆసియా కుమారి రష్మి ఠాకూర్ సోమవారం చండూరు మున్సిపల్ కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక చేనేత కార్మికులు తయారు చేస్తున్న ఇక్కత్ చీరలు, వివిధ డిజైన్ల తయారీ విధానాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రష్మి ఠాకూర్ మాట్లాడుతూ.. బ్రిటిష్ పార్లమెంట్ లో జరగనున్న సదస్సుకు తనకు ప్రత్యేక ఆహ్వానం అందిందని, ఈ వేదికపై చండూరుకు చెందిన ప్రముఖ 'తెలియా రుమాల్' వస్త్రధారణతో హాజరవుతానని స్పష్టం చేశారు. అదే రీతిలో చండూరు తెలియా రుమాల్ విశిష్టతను, మన నేతన్నల అద్భుత నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతానని హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమానికి పూర్వమే ఉనికిలో ఉన్న ఈ సాంప్రదాయ చేనేత కళను కాపాడుకుంటూ, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు: ఎస్. అరుణ్ కుమార్

హ్యాండ్లూమ్స్ డెవలప్మెంట్ కమిషనర్ ఎస్. అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. చండూరు చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల సంక్షేమ పథకాలు, లబ్ధి చేకూరేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చండూరు వాసి చిలుకూరి శ్రీనివాస్ తయారు చేయించే ప్రత్యేక వస్త్రాలను తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి అలంకరణకు వినియోగించడం ఈ ప్రాంతానికి దక్కిన గొప్ప గౌరవంగా అభివర్ణించారు.పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య మాట్లాడుతూ.. చేనేత వృత్తిలో తాను జాతీయ స్థాయిలో పద్మశ్రీ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. చండూరులోని ప్రతి భావంతులైన చేనేత కళాకారులు కూడా పద్మశ్రీ అవార్డు స్థాయికి పోటీ పడాలని పిలుపునిచ్చారు. ఇదే క్రమంలో జాతీయ చేనేత అవార్డులు సాధించిన చిలుకూరి శ్రీనివాస్, గంజి యాదగిరిలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, చేనేత సహకార సంఘం చైర్మన్ పున ధర్మేందర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం బిక్షమయ్య, పులిపాటి ప్రసన్న, ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, దేవాలయ చైర్మన్ రావిరాల నగేష్, కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం, సిపిఎస్ వ్యవస్థాపకులు రాపోలు ప్రభాకర్, యువజన సంఘం అధ్యక్షులు గంజి గంగాధర్, స్థానిక నాయకులు గంజి శ్రీనివాసులు, గంజి వెంకటేశం, గుంటి వెంకటేశం, చెరుపల్లి కృష్ణ, గంజి అశోక్ కుమార్, జు వెంకటేశం, ఏల శ్రీనివాసులు, తిరందాసు సుధా శ్రీనివాసులు, గుర్రం కవిత రాము, కందగట్ల భావ నబుషి, కిరణ్, చిలుకూరి మణి, రవి తదితర చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

- తొర్రూరు మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి):

తొర్రూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు నిత్యావసర సరుకులు అందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరింత సులభతరం అవుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పంజా కల్పన, వార్డు కౌన్సిలర్లు ముద్దసాని సురేష్, వివిధ గ్రామ సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ మరియు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

30న నీట్ పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ, ఆగస్టు 24 (వుదయం జిల్లా ప్రతినిధి) :

ఈ నెల 30వ తేదీన జరగనున్న నీట్ (పీజీ)-2026 కంప్యూటర్ బేస్డ్ పరీక్షను పటిష్టంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 30 (ఆదివారం) ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని వెల్లడించారు. హసన్ పర్తిలోని నోబెల్ టెక్నాలజీ అండ్ సొల్యూషన్స్ (తిరుమల రెడ్డి కన్వెన్షన్ హాల్ ఎదురుగా), రామారంలోని మోక్షిత్ కంప్యూటర్స్ (పొద్దుటూరు గార్డెన్స్ సమీపంలో), వడ్డేపల్లిలోని అయాన్ డిజిటల్ జోన్ (ఫిల్టర్ బెడ్ వద్ద). నిర్వహణ యంత్రాంగం: 3 కేంద్రాలకు ముగ్గురు చీఫ్ సూపరింటెండెంట్లు, 3 సిట్టింగ్ స్క్వాడ్ అధికారులతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిని నియమించారు.

అభ్యర్థులకు సూచన: అభ్యర్థులు పరీక్ష సమయానికి అర గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి. ఉదయం 8:30 గంటల తర్వాత ఎవరినీ లోపలికి అనుమతించరు.

అధికారులకు ఆదేశాలు: కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ దార కవిత, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్, కలెక్టరేట్ AO గౌరీ శంకర్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ అలేఖ్య, ఎస్సీ ఇన్స్పెక్టర్ రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ

వరంగల్, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి) :

రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 3150 ఆధ్వర్యంలో కొత్తవాడలో నిర్వహించిన ఉచిత కుట్టుశిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ మహిళలకు సోమవారం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ప్రాజెక్ట్ చైర్మన్ Rtn. PP బెతి అశోక్ బాబు, టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత ముఖ్య అతిథులుగా హాజరై సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు కుట్టుశిక్షణ ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని కుటుంబాలకు ఆసరాగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా కేంద్రం ద్వారా ఇప్పటివరకు 100 మంది మహిళలు శిక్షణ పూర్తి చేసుకుని ఉపాధి పొందుతున్నారని నిర్వాహకులు గజ్జెల కావ్య, ఆడెపు శిరీష, చిప్ప కావ్య తెలిపారు. సెంటర్ నిర్వహణకు సహకరిస్తున్న చిప్ప వెంకటేశ్వర్లుకు, రోటరీ క్లబ్ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సాధికారతను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి)

జిల్లాలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల నుండి 2026 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5, 2026న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

అవార్డులకు ఆసక్తి, అర్హత కలిగిన ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను సంబంధిత మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కి ఆగస్టు 27, 2026లోగా సమర్పించాలని సూచించారు. ఉత్తమ సేవలను అందిస్తున్న ఉపాధ్యాయులలో ఆయా కేటగిరీలకు సంబంధించి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జీహెచ్ఎం గ్రేడ్-2, ఎస్ఏ, ఎస్టీటీ కేటగిరీలకు చెందిన ఉపాధ్యాయుల ఎంపికను మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన ఉపాధ్యాయుల పూర్తి వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో సిద్ధం చేసి, మండల విద్యాశాఖ అధికారులు ఆగస్టు 31, 2026లోగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఇప్పటికే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వారు ఈ ఎంపికకు అనర్హులని స్పష్టం చేశారు. అలాగే అభ్యర్థిపై ఎటువంటి కోర్టు కేసులు పెండింగ్‌లో ఉండకూడదని, ఆరోపణలు లేదా క్రమశిక్షణా చర్యలు పెండింగ్‌లో ఉండరాదని తెలిపారు. అభ్యర్థి సేవా రికార్డు సంతృప్తికరంగా ఉండాలని పేర్కొన్నారు.

సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పాటు సైటేషన్‌ను కూడా జతచేసి సమర్పించాలని సూచించారు. ఎంపికకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు, సూచనలను సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు ఈ-మెయిల్ ద్వారా పంపనున్నట్లు తెలిపారు.

ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ నితికా పంత్

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్ ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి,వారి సమస్యలను విన్నారు. అనంతరం ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి, తగిన విధంగా పరిష్కరించేందుకు సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత పోలీసు స్టేషన్‌ల అధికారులతో చరవాణి లో మాట్లాడి, ఫిర్యాదుల స్థితిగతులను తెలుసుకుని త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిశీలించి న్యాయబద్ధమైన పరిష్కారం అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ , ఉపసర్పంచ్

సత్తుపల్లి ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

వేంసూరు మండల పరిధిలోని కందుకూరు బోసు బొమ్మ సెంటర్ పరిసరాలలో భారీ విద్యుత్ సమస్యతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి , ఉపసర్పంచ్ గొర్ల ప్రభాకర్ విద్యుత్ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ ఉప సర్పంచ్లను ప్రజలు అభినందించారు.

ప్రజావాణిలో ఐదు దరఖాస్తులు

హసన్ పర్తి ఆగష్టు23 (వుదయం ప్రతినిధి):

మండల స్థాయి ప్రజావాణిలో ఐదు దరఖాస్తులు వచ్చాయని మండల నోడల్ అధికారి సుమనవాణి తెలిపారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఎంపీడీవో తెలుపుతూ, ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులతో కలిసి మండల లెవెల్ లోనే పరిష్కరించి సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు, మండల స్థాయి అధికారుల పరిధి కానీ సమస్యలు మాత్రమే జిల్లా అధికారులకు పంపిస్తామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని రకాల సహాయ సహకారాలు సంబంధిత సహాయకులు లబ్ధిదారులకు కావలసిన సమాచారాన్ని అందిస్తున్నారని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పూజారి కిరణ్ కుమార్ తో పాటు అన్ని శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాదివాస్‌లో బాధితుల వినతులను స్వీకరించిన జిల్లా ఎస్పీ

భూపాలపల్లి: ఆగస్టు 24(వుదయం విలేకరి):

భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 15 ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, ఇతర పోలీస్ సంబంధిత అంశాలపై వచ్చిన ప్రతి వినతిని ఎస్పీ ఓర్పుగా విని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

టైగర్ జోన్,ఎకో-సెన్సిటివ్ జోన్ రద్దు చేయాలి

మాజీ సర్పంచ్ పై కేసు ఎత్తివేయాలి

జన్నారం,ఆగస్ట్ 24(వుదయం విలేఖరి)

జన్నారం మండల పరిధిలోగల టైగర్ జోన్, ఎకో సెన్సిటివ్ జోన్ ను ఎత్తివేయాలంటూ సామాజిక కార్యకర్త భూమాచారి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సోమవారం రోజున స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజావాణి ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ కు టైగర్ జోన్ వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారంటూ, ఎక్కడా లేని విధంగా కేవలం జన్నారం మండలంలోని ఇసుకపై ఆంక్షలు పెడుతున్నారు అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందజేశారు. వ్యవసాయానికి యంత్రాలు వాడరాదంటూ ఆంక్షలు విధించడం వల్ల పంటల సాగు కష్టంగా మారిందని, ఇసుక కొరత ఏర్పడి,ఎలాంటి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు, ఇండ్ల నిర్మాణాలు జరగడం లేదని,ఇసుకపై ఎలాంటి ఆంక్షలు ఉండరాదని ఆదివాసి గూడెంకు రోడ్డు నిర్మించే తరుణంలో అటవీ అధికారులు ఎకో-సెన్సిటివ్ జోన్ పేరుతో అడ్డుకొని, మాజీ సర్పంచ్ జక్కు భూమేష్‌పై అక్రమ కేసులు నమోదు చేశారు.దీంతో రోడ్డు నిర్మాణం నిలిచిపోయిందని ఆయనపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలి.ప్రాంతీయ అభివృద్ధి కొరకు మరియు రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం ఇక్కడ నాలుగు వరుసల జాతీయ రహదారిని ఏర్పాటు చేయాలి.వివిధ కారణాలతో సస్పెండ్ అయిన స్థానిక అటవీ అధికారులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బద్రి నాయక్ ఉన్నారు.

రైతాంగ ఉద్యమానికి, ప్రజా ఉద్యమాలకు సారంపల్లి మల్లారెడ్డి సేవలు చిరస్మరణీయం

మధిర, ఆగస్టు 24, వుదయం ప్రతినిధి:

సిపిఎం సీనియర్ నాయకులు, రైతాంగ ఉద్యమ నేత సారంపల్లి మల్లారెడ్డి మృతికి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అన్నారు.సిపిఎం డివిజన్ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు విప్లవ జోహార్లు తెలియజేశారు. ఆయన చిత్రపటానికి డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ సారంపల్లి మల్లారెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన నిబద్ధత కలిగిన నాయకులని అన్నారు. మల్లారెడ్డి మరణం సిపిఎం పార్టీకి, రైతు సంఘానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయనను కోల్పోవడం ద్వారా ఒక నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడిని, ప్రజల కోసం నిరంతరం పోరాడిన ఉద్యమకారుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సారంపల్లి మల్లారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు , పట్టణ, మండల కార్యదర్శులు పడకంటి మురళి, మందా సైదులు, పట్టణ మండల కమిటీ సభ్యులు తేలప్రోలు రాధాకృష్ణ, పతంగి నాగయ్య, పెంటి వెంకటరావు, సోములమల్లా చారి,పారుపల్లి సాంబశివరావు,వడ్రానపు మధు, నామల శ్రీను,ఎర్రిబోయిన రాము,తదితరులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ ఇన్‌స్పెక్టర్, ఆయాల నియామకాల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

ఖానాపురం, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి):

రాజకీయ జోక్యంతో ఆగిపోయిన ప్రీ ప్రైమరీ ఇనిస్పెక్టర్, ఆయాల నియామకాల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (DTF) అధ్యక్ష కార్యదర్శు రాజశేఖర్, సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వము పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను బలోపేతం చేయడానికి ప్రారంభించిన నూతన నియామకాల ప్రక్రియను పారదర్శంగా నిర్వహించాలని తెలుపుతూ, ఇట్టి నియామక ప్రక్రియను అర్హత మెరిట్ ను బట్టి ఇనిస్పెక్టర్, ఆయాల నియామకాల ప్రక్రియను కొనసాగించాలని తెలుపుతూ,

స్థానిక నాయకుల ప్రోత్బలంతో ఇటి ప్రక్రియకు సంబంధించిన నియామకాలను నిర్వహిస్తే ప్రభుత్వ ఆశయం నెరవేరదని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించలేరని మెరిట్ ప్రకారం నియామకాల ప్రక్రియ జరిపితే విద్యార్థులకు న్యాయం చేసిన వారు అవుతారని డిటిఎఫ్ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజావాణి కి రెండు దరఖాస్తులు

దండేపల్లి: ఆగస్టు 24 (వుదయం విలేఖరి)

ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి రెండు దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు ఒకటి రెవెన్యూ పై ఒకటి విద్యుత్ పై దరఖాస్తులు అందినట్లు తెలిపారు మండలంలో ఏ ప్రభుత్వ శాఖలో సమస్య ఉన్న ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి లో ఫిర్యాదు చేయాలని సూచించారు. పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రోహిత్ దేశ్పాండే,ఎంపిఓ ప్రసాద్,మండల వ్యవసాయ అధికారి గొర్ల అంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక



మహాదేవపూర్: ఆగస్టు 24(వుదయం ప్రతినిధి):

మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం మండల 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో రవీంద్రనాథ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజావేదికకు ప్రిసైడింగ్ అధికారి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అడిషనల్ సురేందర్ హాజరయ్యారు అని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 18 గ్రామ పంచాయతీలలో చేపట్టిన పనులకు సంబంధించి 16వ విడత సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందని వెల్లడించారు ఆడిట్ బృందం గ్రామ పంచాయతీలలో ప్రత్యక్షంగా పర్యటించి జరిగిన పనులను క్షుణ్ణంగా పరిశీలించి, తనిఖీలో వారు గమనించిన అంశాలను ఈ ప్రజావేదికలో చదివి వినిపించడం జరిగిందని అన్నారు.ఈ తనిఖీలో గుర్తించిన లోపాలకు గాను బాధ్యులపై రూ. 29,863/- రికవరీ / పెనాల్టీ విధించడం జరిగిందని పేర్కొన్నారు.బాధ్యులకు త్వరలో జిల్లా గ్రామీణాభివృద్ధి కార్యాలయం నుండి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని సరైన సాక్షాధారాలు సమర్పించినచో పెనాల్టీ / రికవరీ తొలగించడం జరుగుతుందని ప్రిసైడింగ్ అధికారి తెలిపారు అన్నారు ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ విభాగం నుండి ధరమ్ సింగ్, జిల్లా విజిలెన్స్ విభాగం నుండి రూబీనా బేగం, ఆంబుడ్స్ మెన్ శ్రీనివాస్, స్టేట్ టీం మేనేజర్ దత్త,రవి యాదవ్,ఏ పి ఓ శ్రీనివాస్ తోపాటు వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు హాజరయ్యారు అని ప్రకటనలో పేర్కొన్నారు.

టైగర్ జోన్,ఎకో సెన్సిటివ్ జోన్ పై అపోహలు వద్దు :

ఎప్డివో రామ్మోహన్

జన్నారం,ఆగస్ట్ 24(వుదయం విలేకరి)

టైగర్ జోన్,ఎకో సెన్సిటివ్ జోన్ లపై అపోహలు నమ్మవద్దని జన్నారం రేంజ్ డివిజనల్ అధికారి ఎం. రామ్మోహన్ తెలిపారు. సోమవారం రోజున స్థానిక ఎఫ్ డి ఓ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కోర్ ఏరియా, బఫర్ ఏరియా మొత్తం కలిపి 2015 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉందని అన్నారు.స్థానిక ఆదివాసీలు పెద్దపులిని ఆరాధ్య దైవంగా కొలుస్తారని అన్నారు.వివిధ రకాల జాతుల పక్షులు, సరిసృపాలు, ఔషధ మొక్కలు సుమారు 300 రకాల చెట్లు కలిగి ఉన్నదని. సుమారు 130 స్థానిక కుటుంబాలు ఈ టైగర్ రిజర్వ్ మీద ఆధారపడి ఉన్నాయని అన్నారు. ఇందనపల్లి రేంజ్ పరిధిలో వెదురు ఉత్పత్తుల కేంద్రాన్ని స్థానికుల సహాయంతో ప్రారంభించామని దానితో వారికి ఉపాధి మార్గం లభిస్తుందని అన్నారు. అడవులలో చేపట్టే తాత్కాలిక పనులలో కూడా స్థానికులకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. అవ్వాల్ అభయారణ్యం అనగా టైగర్ రిజర్వ్ కోర్ ప్రాంతం పరిధి నుండి పది కిలోమీటర్ల మేర ఎకో సెన్సిటివ్ జోన్ అమలు చేయబడుతుందని తెలిపారు.

ప్రజావాణికి ఆరు దరఖాస్తులు

బెజ్జూర్ (వుదయం ప్రతినిధి)

ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఆరు దరఖాస్తులు వచ్చినట్లు ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. విద్యుత్ శాఖకు సంబంధించిన మూడు దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు రెండు, పంచాయతీరాజ్ శాఖకు ఒకటి దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో తాసిల్దార్ రామ్మోహన్, ఏవో నాగరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అలేఖ్య, ఏ ఇ సాయికుమార్ ,వైద్య శాఖ నుండి సూపర్వైజర్ ఐకేపి నుండి సిసి భద్రయ్య, అటవీ శాఖ న

ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు/వార్డు సభలు నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి
- ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి
- మ్యాపింగ్ కాని అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి
- జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

జగిత్యాల ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు/వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు/వార్డు సభలు నిర్వహించాలని సూచించారు గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు సంబంధిత బీఎల్ఓలు చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గ్రామ సభలు/వార్డు సభల నిర్వహణపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు సభల వద్ద ఫారం-6, ఫారం-7, ఫారం-8 తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు గ్రామ సభ/వార్డు సభలో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు 110 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం-6తో పాటు డిక్లరేషన్ ఫారం అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేదా ఇతర వివరాల్లో తప్పులు వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం-8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలన్నారు అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం-7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు మ్యాపింగ్ కాని అనామలీస్ గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు ప్రతి నోటీసులో విచారణ తేదీ విచారణ జరిగే ప్రదేశం సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు నోటీసు జారీ చేసిన తేదీకి విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మొత్తం 1,92,962 నోటీసులు జనరేట్ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు

1,59,098 నోటీసులు జనరేట్ తెలిపారు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఏఈఆర్ఓలతో ప్రత్యేకంగా సమావేశమైన జిల్లా కలెక్టర్ నోటీసుల జారీ పంపిణీ యాప్‌లో వివరాల అప్‌లోడ్ ప్రక్రియపై సమీక్షించారు ప్రతి ఏఈఆర్ఓ నుంచి వేగవంతమైన చర్యల కోసం కార్యాచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు పెండింగ్‌లో ఉన్న నోటీసుల జనరేషన్ పంపిణీ అప్‌లోడ్ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు.నోటీసులు అందజేసిన ప్రతి సందర్భాన్ని బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు 821 నోటీసులు అందజేసినప్పటికీ వాటిలో 77 నోటీసుల పంపిణీ వివరాలు మాత్రమే యాప్‌లో అప్‌లోడ్ అయినట్లు తెలిపారు నోటీసు అందజేయడం దానికి సంబంధించిన ఫొటో వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయడం ఏక కాలంలోనే జరగాలని స్పష్టం చేశారు ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు నోటీసుల వివరాల నమోదు అప్‌లోడ్ విషయంలో కేవలం డీటీపీ ఆపరేటర్లపై ఆధారపడవద్దని తప్పులు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత ఎంఆర్ఓలు స్వయంగా పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ ఆదేశించారు నోటీసుల జారీ పంపిణీ వివరాల అప్‌లోడ్ ప్రక్రియకు సంబంధించి ఏఈఆర్ఓలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు బిఎల్ఓ లకు నేరుగా ఫోన్ లో పర్యవేక్షించాలని ఆదేశించారు ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ సభలు/వార్డు సభలను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు ఎస్ఐఆర్ ప్రక్రియపై మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో ఆర్డిఓ లు ఏఈఆర్ఓలు మున్సిపల్ కమిషనర్ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

మాదకద్రవ్యాల నియంత్రణకు డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి)

మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడం, మాదకద్రవ్యాల బారిన పడిన వారికి చికిత్స, పునరావాసం, అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టేందుకు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వహించేందుకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల (ఎన్‌జీఓ) నుంచి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జి. స్వరూపరాణి తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం, నిర్వహణను తగ్గించే లక్ష్యంతో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న జాతీయ మాదకద్రవ్యాల డిమాండ్ తగ్గింపు కార్యాచరణ ప్రణాళిక (NAPDDR) పథకం కింద డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి అవసరమైన చికిత్స, పునరావాస సేవలు అందించడంతో పాటు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డీ-అడిక్షన్ కేంద్రాల ఏర్పాటుకు ఆసక్తి కలిగిన అర్హత గల స్వచ్ఛంద సంస్థలు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. సంబంధిత సంస్థలు అధికారిక ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హతలు, నిబంధనలు, దరఖాస్తు విధానం తదితర పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని స్వరూపరాణి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), ఆగస్టు 24:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. సిర్పూర్-టి మండల కేంద్రానికి చెందిన షకీల్ హుస్సేన్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు క్యాటరింగ్ సరఫరా చేసినందుకు సంబంధించిన బిల్లులను చెల్లించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం దూరాతండా గ్రామ ప్రజలు తమ గ్రామ ఆశా కార్యకర్తను తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం గోనేటి గ్రామానికి చెందిన రైతులు తమ ఆర్ఓఎఫ్ఆర్ భూముల్లో

బోర్లు ఏర్పాటు చేసుకున్నామని, విద్యుత్ సరఫరా అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన మసాడె అరుణ్ తన కుమారుడికి గురుకుల విద్యాలయంలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహేగాం మండలం కమ్మరపల్లి గ్రామానికి చెందిన జరుపుల సురేష్ తన తండ్రి పేరిట ఉన్న భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికల్‌పేట్ మండలం గుండెపల్లి గ్రామానికి చెందిన తలండి ముత్తుబాయి తాము సాగు చేస్తున్న ప్రభుత్వ భూమికి తమ పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

గ్రీవెన్స్ డేలో 21 ఫిర్యాదులు

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి) :

బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించి, వారికి న్యాయం చేయడమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 21 ఫిర్యాదులు స్వీకరించారు, అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి, ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు,పోలీసు స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. వినతులు, ఫిర్యాదులను స్వీకరించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్టప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో ఫిర్యాదుదారుల్లో పోలీసు శాఖపై భరోసా, నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రీవెన్స్ డేలో అందిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కారంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు, ప్రజలు తమ సమస్యలను నేరుగా గ్రీవెన్స్ డే ద్వారా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు,

తాటి చెట్టు విరిగి, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు

పెద్దపల్లి,ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తాటి చెట్టు విరిగి పడటంతో రెండు విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. దీంతో విద్యుత్ తీగలు తెగిపడి గ్రామంలో సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు, సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతు పనులు చేపట్టారు. దెబ్బతిన్న స్తంభాలు, విద్యుత్ తీగలను సరిచేసి గ్రామంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీసీ జేఏసీ ఛైర్మన్

పెద్దపల్లి ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

కాల్వ శ్రీరాంపూర్ మండల్ ఆశనపల్లి గ్రామం సర్పంచ్ గాజుల మోహన్ గారి బాపమ్మ గాజుల లస్మమ్మ గారు మరణించగా . విషయం తెలిసిన బిఆర్ఎస్ నాయకురాలు బీసీ జెఎసి చైర్మన్ దాసరి ఉషక్క గారు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పిటిసి వంగాల తిరుపతిరెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ ఆడపు శ్రీదేవి రాజు, మడిపల్లి ఆడి గొప్పల సర్పంచ్ రాణి మోహన్, ఆశనపల్లి ఉప సర్పంచ్ మల్లయ్య, కుమ్మరికుంట కుమార్, అబ్దుల్ మాలిక్ పాల్గొవడం జరిగింది.

యూనిఫాంల పంపిణీ

ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్

కోరుట్ల ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ 4వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు నూతన యూనిఫాంల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు విచ్చేసి అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు స్థానిక వార్డు కౌన్సిలర్ తెడ్డు శ్రీజ విజయ్ లతో కలిసి నూతన యూనిఫామ్ లను అందజేశారు అనంతరం పలువురు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పించిందని అందులో భాగంగానే నేడు ఈ ఉచిత యూనిఫాంల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారంతో పాటు ఉచితంగా యూనిఫాంలను అందిస్తుందని కావున ఇట్టి సదవకాశాన్ని ప్రతి ఒక్క చిన్నారులు ఉపయోగించుకోవాలని వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ స్థానిక నాయకులు తెడ్డు విజయ్ అంగన్వాడి టీచర్ శంకరమ్మ ఆయా విజయ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

పెద్దపల్లి ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

ఓదెల మండల కేంద్రానికి చెందిన తీర్థాల కుమార్ గారి తల్లి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రాజమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రాజమ్మ ఆత్మకు శాంతి చేకూరాల. వారి వెంట ఓదెల విలేజ్ ప్రెసిడెంట్ రమేష్, బుధే కుమార్, చింతం మొగిలి, శ్రవణ్,BRS నాయకులు ఉన్నారు..

రామగుండం, సుల్తానాబాద్‌లలో టీజీఈజేఏసీ ఉద్యమ సన్నాహక సమావేశం విజయవంతం

27 మహాధర్నాకు ఉద్యోగులు భారీగా తరలిరావాలి

జే ఏ సీ చైర్మన్ బొంకూరి శంకర్

పెద్దపల్లి ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) ఆధ్వర్యంలో రామగుండంలో, సుల్తానాబాద్ లో సోమవారం నిర్వహించిన ఉద్యమ సన్నాహక సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని రానున్న ఉద్యమ కార్యాచరణను విజయవంతం చేయాలని సంకల్పించారు. ఈ సందర్భంగా TGEJAC పెద్దపల్లి జిల్లా చైర్మన్, TNGOs జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ, "206 ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాలు ఒకే వేదికపైకి రావడం ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనం. PRC అమలు, పెండింగ్‌లో ఉన్న 6 DAల విడుదల, CPS రద్దు చేసి OPS పునరుద్ధరణ, హెల్త్ కార్డుల సమర్థ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, GO-25 సవరణ, GO-190 అమలు వంటి డిమాండ్లు ఉద్యోగుల హక్కులు. ఈ హక్కులను సాధించేది సంఘటిత ఉద్యమమే" అని పేర్కొన్నారు. ఆగస్టు 27న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాధర్నాకు రామగుండం డివిజన్ , సుల్తానాబాద్ డివిజన్ నుంచి అధిక మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొని ఉద్యమ విజయానికి దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. "పెద్దపల్లి జిల్లా నేల ఎప్పుడూ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చింది. TNGOs పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, "ఇది కొంతమంది నాయకుల ఉద్యమం కాదు; ప్రతి ఉద్యోగి భవిష్యత్తుకు సంబంధించిన ఉద్యమం. ప్రతి కార్యాలయం, ప్రతి శాఖ, ప్రతి మండలం నుంచి ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. ఈరోజు సమావేశానికి రాని సహోద్యోగిని కూడా మహాధర్నాకు తీసుకురావడం మనందరి బాధ్యత" అని అన్నారు. పెండింగ్ DAలు, CPS ఉద్యోగుల భవిష్యత్తు, హెల్త్ కార్డుల అమలు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వంటి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. "ఉద్యోగుల ఐక్యతే విజయపథం. ఆగస్టు 27 మహాధర్నా పెద్దపల్లి జిల్లాలో చరిత్ర సృష్టించే కార్యక్రమం కావాలి" అని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం, సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ మహాధర్నా కార్యక్రమాలను కూడా విజయవంతం చేయాలని నాయకులు కోరారు. రానున్న రోజుల్లో రామగుండం, సుల్తానాబాద్, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఉద్యోగుల హక్కుల సాధన వరకు ఉద్యమం నిరంతరంగా కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర నాయకులు సందీప్ రావు, టీఎన్జీఓ అసోసియేట్ అధ్యక్షులు గోపు అనిత, కోశాధికారి కొమురయ్య, జిల్లా సంఘ బాధ్యులు ఎదుల ప్రవీణ్, సౌమ్య, అంజి, చొప్పరి శ్రీనివాస్, శివ,రాజారత్నం, అంకమల్ల అనిల్ , రామగుండం యూనిట్ అధ్యక్షులు జగన్, కార్యదర్శి సరిత, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్షురాలు నాయిని భాగ్యమ్మ, కార్యదర్శి రాజీ రెడ్డి , పెద్దపల్లి జిల్లా ఎమ్ పి డి ఓ ల అధ్యక్షులు నీలగిరి దివ్యదర్శన్ రావు, ఇంజనీర్ల సంఘం కార్యదర్శి రవీంద్ర చారి, నరేష్, శ్రీకాంత్, లావణ్య, రూన్సీరాణి, టీ జీ ఓ సంఘం నాయకులు వెంకటలక్ష్మి , టీఎన్జీఓ నాయకులు శ్రీవాణి, చంద్రశేఖర్, రీటా కుమారి, మధులిక, శ్రీకాంత్, అంజి, శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, వికాస్, ప్రకాష్, తిరుపతి, రమేష్, కరీం, దామోదర్, సతీష్, స్రవంతి, స్వర్ణా రాణి, లీల, సంతోష్, రవితేజ,రాజప్రసాద్, లక్ష్మణ్, రాజేశం, వినయ్, రాంచంద్రం, రవీంద్ర, లావణ్య, శైలజ, రవి, రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కుమారి, బి ఉమా , వనిత శ్రీహరి పాల్గొన్నారు.

ప్రజావాణికి 142 దరఖాస్తులు

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి):

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు,జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 142 దరఖాస్తులు అందగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

ఆర్డీఓ కార్యాలయాల్లోనూ...

సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 6 దరఖాస్తులు, వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో 5 దరఖాస్తులు వచ్చాయి. సంబంధిత అధికారులకు అర్జీలను అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి నిర్వహించారు. ఎంపీడీఓలు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు,మండలాల వారీగా బోయినపల్లి 9, చందుర్తి 0, ఇల్లంతకుంట 10, గంభీరావుపేట 10, కోనరావుపేట

2, ముస్తాబాద్ 11, రుద్రంగి 2, తంగళ్లపల్లి 10, వీర్నపల్లి 7, వేములవాడ అర్బన్ 5, వేములవాడ రూరల్ 12, ఎల్లారెడ్డిపేట 3 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు,ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని పేర్కొన్నారు.ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలోని ఓటర్లకు నోటీసులు త్వరగా అందించాలి

రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), ఆగస్టు 24:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లకు, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు బూత్ స్థాయి అధికారుల ద్వారా నోటీసులు అందించాలని తెలిపారు. నోటీసుల్లో తేదీ, ప్రదేశం, సమయం స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నోటీసు వివరాలను సంబంధిత ఓటర్లకు 48 గంటల ముందుగానే అందించాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించి ఓటరు జాబితాలోని వివరాలను చదివి వినిపించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ఖాళీల భర్తీకి సంబంధించి నివేదిక అందించాలని, ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్

(రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ మాట్లాడుతూ, మ్యాపింగ్ కాని ఓటర్లు, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా నిర్దిష్ట సమయంలో నోటీసులు అందేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి బుధవారం డివిజన్ స్థాయిలో, ప్రతి గురువారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 27వ తేదీన ప్

అధికారుల సమన్వయంతో భూముల రీ సర్వే వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్
- భూ భారతి సాదాబైనామా పై ప్రత్యేక దృష్టి సారించాలి
- ప్రతి రోజు 40 ఎకరాల భూమిని రీ సర్వే చేయాలి
- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- భూముల రీ సర్వే భూ భారతి సాదాబైనామా తదితర అంశాల పై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష

జగిత్యాల ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియను రెవెన్యూ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సమన్వయంతో వేగంగా ప్రతి రోజు 40 ఎకరాల భూమిని రీ సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆదేశించారు భూముల రీసర్వే ప్రక్రియ భూ భారతి సాదాబైనామా తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత రెవెన్యూ సర్వే అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా ఆయా మండలాల లో ఎన్ని ఎకరాలు చేశారో అందులో ప్రభుత్వ పట్టా భూములు ఎన్ని ఎకరాలు గుర్తించారో వంటి వివిధ అంశాల పై తహసీల్దార్లు సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియ మార్చి 2026 లో ప్రారంభం చేసినప్పటికీ ఇప్పటి వరకు పనుల్లో నెమ్మదిగా కొనసాగడం పై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా సేకరించాలని లక్ష్యం నిర్దేశించుకుని రీ సర్వే వేగంగా పూర్తి పారదర్శకత తో పూర్తి చేయాలని సర్వే చేసిన గ్రామాల రికార్డులు సంబంధిత తహసీల్దార్లకు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు గ్రామాల్లో సర్వే చేసే ముందు ఆయా భూముల సర్వే నంబర్ల వివరాలు జీపీఓ లు పంచాయతీ కార్యదర్శుల ద్వారా భూముల సమాచారం చేరవేయాలని తెలిపారు గ్రామ సరిహద్దుల రీ సర్వే ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో నిత్యం పరిశీలించాలని సూచించారు గ్రామ సరిహద్దుల రీ సర్వే చేసేప్పుడు వివిధ శాఖల (వ్యవసాయ ఇరిగేషన్ అటవీ) అధికారులు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు సర్వే పూర్తి

వివరాలు క్షేత్ర.స్థాయి రికార్డులలో పరిశీలించిన తర్వాత మిగతా ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు ప్రభుత్వ భూముల గుర్తింపు పరిరక్షణ పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు ప్రతి తహసీల్దార్ తమ పరిధిలోని కార్యాలయ సిబ్బంది సర్వే అధికారులతో భూముల రీ సర్వే భూ భారతి సాదాబైనామా ప్రక్రియ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని తెలిపారు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ సమావేశంలో ఆర్డీఓలు ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ తహసీల్దార్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు ఆయా మండలాల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

రామగుండంలో ఎన్ఐఏ తనిఖీలు, ఉగ్రవాద సంస్థలతో సైబర్ లింకులపై ఆరా!

- విద్యార్థిని విచారించిన బృందం
- ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ స్వాధీనం
- పారిశ్రామిక నగరంలో కలకలం

పెద్దపల్లి ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలో జాతీయ దర్యాప్తు సంస్థ న్యూఢిల్లీ (ఎన్ఐఏ), గుజరాత్ పోలీసుల బృందం సంయుక్తంగా సోమవారం ఉదయం సోదాలు నిర్వహించింది. ఉగ్రవాదుల సైబర్ లింకులకు సంబంధించి ఎన్ఐఏ బృందం విస్తృతంగా ఆరా తీసింది. అయోధ్య నగర్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ బృందం స్థానిక వైద్యుడి ఇంట్లో సోదాలు నిర్వహించడం కలకలం రేపింది. వైద్యుడు ఆయుబ్ ఖాన్ కుమారుడు, ఇంజినీరింగ్ విద్యార్థి ముజామిల్ ఇంట్లో ఉదయం దర్యాప్తు సంస్థ బృందం గంటలపాటు సోదాలు చేపట్టింది. ముజామిల్‌కు ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయా? సైబర్ నేరాలకు సంబంధించి విదేశీ లింకులు ఉన్నాయా? అనే కోణాల్లో అధికారులు విచారించినట్లు తెలిసింది. సోదాల అనంతరం ముజామిల్ వద్ద ఉన్న ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాల్లోని సమాచారాన్ని పరిశీలించనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై రామగుండం ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్థానిక పోలీసులు కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

తెల్లవారుజామున కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది, స్థానిక పోలీసులు కలిసి సోదాలు నిర్వహించడంతో రామగుండం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. అయితే ముజామిల్‌పై ఉన్న ఆరోపణలు, దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన అంశాలపై అధికారికంగా పూర్తి వివరాలు ఎన్ఐఏ విచారణలో తెలియాల్సి ఉంది.

రామగుండం పట్టణానికి చెందిన ముజామిల్ అనే ఇంజినీరింగ్ విద్యార్థిని సోమవారం ఎన్ఐఏ దర్యాప్తు సంస్థ బృందం విచారించగా, తాను గత సంవత్సరం ఏఐ కోర్స్ కోసం ఒక గ్రూపులో తనను యాడ్ చేశారని తెలిపారు. ఆ గ్రూపుకు సంబంధించి వ్యక్తులు అరెస్టు కావడంతో, దానికి సంబంధించి తనను విచారించారని ఆ యువకుడు పేర్కొన్నారు. అయితే గత చాలా నెలల క్రితమే తాను ఆ గ్రూపు నుంచి వైదొలిగినట్లు చెబుతున్నారు. మళ్లీ విచారణ ఉంటుందని పోలీసులు పేర్కొన్నట్లు ఆ యువకుడు తెలిపాడు.

అక్టోబర్ నెలాఖరులోగా ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూముల రీ–సర్వే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రతి సర్వే బృందం రోజుకు 30 ఎకరాల రీ–సర్వే లక్ష్యంగా పనిచేయాలి
- భూ వివాదాలతో సంబంధం లేకుండా 100 శాతం
- భూముల రీ–సర్వే నిర్వహించాలి
- లైసెన్స్‌డ్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి
- ప్రతి రోజు సర్వే డేటాను ఆన్‌లైన్‌లో సింక్రనైజ్ చేయాలి

పెద్దపల్లి, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటి దశలో ఎంపిక చేసిన 70 రెవెన్యూ గ్రామాల్లో భూముల రీ–సర్వే ప్రక్రియను అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులతో భూముల రీ–సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ప్రకారం రీ–సర్వే పనుల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం ఎకరాకు రూ.60 చొప్పున చెల్లిస్తుందని, రీ–సర్వే పనులు పూర్తయిన 15 రోజుల్లోగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రీ–సర్వే పనులకు ముందుకు రాని లైసెన్స్‌డ్ సర్వేయర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు 13 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేసినట్లు తెలిపారు. గురువారం నాటికి ఎంతమంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు రీ–సర్వేకు ముందుకు వచ్చారో వివరాలు సేకరించి, తహసీల్దార్లు ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయిన గ్రామాలకు రూ.5 వేల మొత్తాన్ని అందించేలా తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సర్వే బృందంలో జీపీఓ, లైసెన్స్‌డ్ సర్వేయర్, రెగ్యులర్ సర్వేయర్ ఉండేలా చూడాలని సూచించారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు అందుబాటులో లేని సందర్భంలో రెవెన్యూ సిబ్బంది, జీపీఓలను వినియోగించుకుని రీ–సర్వే ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు.

భూ వివాదాలు ఉన్నప్పటికీ రీ–సర్వే ప్రక్రియను నిలిపివేయకుండా 100 శాతం భూములను సర్వే చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వివాదాస్పద భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకూడదని సూచించారు. ప్రతి సర్వే బృందం రోజుకు కనీసం 30 ఎకరాల రీ–సర్వే పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పని చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీ–సర్వే పనులను ఒకేసారి ప్రారంభించి సమాంతరంగా కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. రీ–సర్వే ప్రక్రియపై గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి ప్రజల సహకారం తీసుకోవాలని తెలిపారు. రీ–సర్వేకు సంబంధించిన అన్ని రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి రోజు నిర్వహించిన సర్వే డేటాను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా సింక్రనైజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీ–సర్వే పూర్తి చేసిన గ్రామాల వివరాలు, పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఒక గ్రామం రీ–సర్వే పూర్తి చేయని సిబ్బందికి పదోన్నతి కల్పించరాదనే ప్రభుత్వ నిబంధనను అధికారులు దృష్టిలో ఉంచుకుని, నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడానికి సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ ఓదెల తహసిల్దార్ వనజ, ఇన్చార్జి డిపిఓ శ్రీ మాల, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ సంబంధిత రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

1 లక్ష 63 వేల 100 రూపాయల నగదు

52 పేక ముక్కలు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం

కోరుట్ల ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గమ్లాపూర్ గ్రామంలో ఒక ఇంటి వద్ద డబ్బులు పందెం గా పెట్టి మూడు ముక్కల పేకాట ఆడుతున్నరన్న పక్క సమాచారం అందరంతో పోలీసు అధికారులు దాడి చేశారు కోరుట్ల పోలీస్ స్టేషన్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తి దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నాడు వారి వద్ద నుండి పేకాటకు పందెం గా ఉపయోగిస్తున్న 1లక్ష 63 వేల 100 రూపాయల నగదు 52 పేక ముక్కలు ఐదు మొబైల్ ఫోన్లు పంచనామా ద్వారా సాధనం చేసుకున్నారు ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై గేమింగ్ నిబంధనల ప్రకారం ఏ చర్యలు తీసుకొని తదుపరి చట్ట పరమైన చర్యలు చేపట్టడం జరిగింది డబ్బులు అందంగా పెట్టి పేకాట జూదం వంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు ప్రజలు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని తమ పరిసరాల్లో చూద్దాం లేదా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

కోరుట్ల ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు జిల్లా సైన్స్ అండ్ మ్యాథ్స్ ఫెయిర్ జగిత్యాల ఆధ్వర్యంలో ఈ నెల 22న జగిత్యాలలోని యెగశాల క్రీసెంట్ హైస్కూల్‌లో జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శన పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో కోరుట్ల బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 6వ 8వ తరగతి విద్యార్థులు పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ పతకాలను సాధించారు జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సంబంధిత విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది విద్యార్థుల ప్రతిభను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండేటి గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

మహిళా సాధికారతకే పెద్దపీట మంత్రి అడ్లూరి

ధర్మపురి ఆగస్ట్24(వుదయం ప్రతినిధి):

మహిళల ఆర్థిక,సామాజిక అభి వృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోం దని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మండలం లోని నాగారం గ్రామంలో జా తీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు సుమారు రూ.10 లక్షల వ్య యంతో నిర్మించనున్న నూతన మహి ళా సంఘ భవన నిర్మాణ పనులకు మంత్రి సర్పంచ్ చిలుముల.లక్ష్మణ్ తో కలిస శంకుస్థాపన చేశారు.ఈ సంద ర్భంగా మంత్రి మాట్లా డుతూ,మహిళా సంఘాల బలోపేతాని కి మౌలిక వసతులు ఎంతో కీలకమ న్నారు. కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయం చైర్మన్ సంఘ నబట్ల.దినేష్,ఎఎంసి చైర్మన్ చిలు ముల.లావణ్య,వైస్ చైర్మన్ సంగ. నరసింహులు,తహశీల్దార్ శ్రీనివాస్,నాయకులు గడ్డం.భాస్కర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి,శైలేందర్ రెడ్డి,జె. సుముక్,అధికారులు,గ్రామస్థులు, పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉపాధ్యాయ పోస్టులకు 1,199 దరఖాస్తులు

- ఈనెల 27 నుంచి ధ్రువీకరణ పత్రాల సమర్పణ
- సెప్టెంబరు 5 వరకు గడువు, సిడిపిఓ వాణిశ్రీ

ధర్మపురి ఆగస్ట్ 24(వుదయం ప్రతినిధి):

జిల్లాలోని మహిళా, శిశు సంక్షే మ శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న 64 అంగన్‌వాడీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకిఅంతర్జాలం ద్వా రా మొత్తం 1,199 దరఖాస్తులు వచ్చినట్లు సీడీపీవో వాణిశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రాజెక్టుల వారీగా ఖాళీలు దరఖాస్తుల వివరాలు ఇలా జగిత్యాల 22 పోస్టులకు 521 దరఖా స్తులు,ధర్మపురి 16 పోస్టులకు 293 దరఖాస్తులు,మెట్‌పల్లి 14 పోస్టులకు 249 దరఖాస్తులు,మల్యాల 12 పోస్టు లకు 136 దరఖాస్తులు,దరఖాస్తు చేసుకు న్న అభ్యర్థులు ఈనెల 27వ తేదీ నుంచి సెప్టెంబరు 5వ తేదీ వరకు సంబంధిత ప్రాజెక్టు కార్యాలయాల్లో పనివేళల్లో హాజ రుకావాలని ఆమె సూచించారు. అభ్యర్థులు తమ దర ఖాస్తు ప్రతీతో పాటు,గెజిటెడ్ అధి కారిధ్రువీకరించిన అన్ని పత్రాల జిరా క్స్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. పరిశీలన నిమిత్తం అసలు ధ్రువీకరణ పత్రాలను కూడా వెంట తీసుకురావాలని తెలిపారు.నిర్ణీత గడువు దాటి న తర్వా త సమర్పించే పత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసు కోబోమని సిడిపిఓ వాణిశ్రీ స్పష్టం చేశారు.

ఆప్తుల్ని కోల్పోయిన కుటుంబానికి అండగా ప్రభుత్వం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- మృతులకు నివాళులర్పించిన విప్ ఆది శ్రీనివాస్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే

రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి) :

చందుర్తి మండలం లింగంపేట గ్రామ పరిధిలో శనివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు, సోమవారం వేములవాడ ఏరియా ఆస్పత్రిలో మృతుల కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేతో కలిసి పరామర్శించి ఓదార్చారు, మృతదేహాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు,రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబ సభ్యులు వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు రక్తసంబంధీకులు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది, షాదుల్లాతో పాటు ఆయన భార్య హాసీనా, మరో హాసీనా, పదో తరగతి చదువుతున్న చిన్నారి మృతి చెందడం అత్యంత బాధాకరమని విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి వైద్యం అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో ఒక్కొక్కరుగా మృతి చెందారని తెలిపారు, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని విప్ హామీ ఇచ్చారు. ఒకే ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు

మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలు తప్పక పాటించాలని ఆది శ్రీనివాస్ సూచించారు,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ముందు, వెనుక సీట్లలో ప్రయాణించే వారంతా సీట్‌బెల్ట్ ధరించాలని కోరారు. అతివేగంగా వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని సూచించారు, ప్రయాణికుల భద్రతపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి ఒక్కరూ తమ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకుని సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించి, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని విప్ ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల భద్రతకు ప్రత్యేక ట్రాఫిక్ చర్యలు

- ట్రాఫిక్ నియంత్రణకు సమన్వయంతో పటిష్ట చర్యలు
- పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సమన్వయంతో చర్యలు

వరంగల్ క్రైం, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి) :

వరంగల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాఠశాలకు వచ్చి వెళ్లే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం వరంగల్ పబ్లిక్ స్కూల్ నుంచి రాజ్ హోటల్ వరకు పోలీస్, బల్దియా, రోడ్లు–భవనాల శాఖల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా పాఠశాల ప్రారంభం, ముగింపు సమయాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ట్రాఫిక్ భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా, వాహనాల వేగాన్ని నియంత్రించేలా అవసరమైన చర్యలు చేపట్టడం, ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా క్రమబద్ధీకరించడం, అనవసరమైన క్రాస్ మూమెంట్స్‌ను నియంత్రించడం వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. అలాగే రహదారి మధ్యలో ఉన్న డివైడర్లను పరిశీలించి, విద్యార్థులు, పాదచారులు అనధికారికంగా రోడ్డు దాటే అవకాశం ఉన్న ప్రాంతాల్లో డివైడర్ ఓపెనింగ్స్‌ను మూసివేయడం, అవసరమైన చోట్ల మాత్రమే ఓపెనింగ్స్ ఉంచడం వంటి చర్యలపై చర్చించారు. పాఠశాల పరిసరాల్లో వాహనాల పార్కింగ్, పాఠశాల బస్సుల రాకపోకలు, పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను కూడా పరిశీలించారు.

విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యంగా, పాఠశాల పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులు సూచించారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

పాఠశాల సమయాల్లో ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ పెంచడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో బ్యారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, డీసీపీ సెంట్రల్ జోన్ ధార కవిత, ఏసీపీ ట్రాఫిక్ సత్యనారాయణ, ఆర్‌అండ్‌బీ జిల్లా అధికారి, ఎస్ఈ రాజ్‌కుమార్, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

- మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి
- జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

పెద్దపల్లి, ఆగస్టు-24 (వుదయం ప్రతినిధి)

ఆగస్టు 27న రాష్ట్రంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు,వార్డు సభలు నిర్వహించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ సభలు,వార్డు సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ భవనంలో, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత పోలింగ్ కేంద్రంలో సభలు నిర్వహించాలని తెలిపారు. సంబంధిత బీఎల్ఓలు, చునావ్ పాఠశాల సభ్యులు సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ సభలు,వార్డు సభల నిర్వహణపై బీఎల్ఓల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సభల వద్ద ఫారం–6, ఫారం–7, ఫారం–8 తదితర అవసరమైన ఫారాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. గ్రామ సభ,వార్డు సభలో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని, జాబితాలో పేరు లేని అర్హత కలిగిన భారతీయ పౌరులను గుర్తించాలని సూచించారు. 01.10.2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే వారు ఫారం–6తో పాటు డిక్లరేషన్ ఫారం, అవసరమైన ఆధారాలను సమర్పించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేదా ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉన్నట్లయితే ఫారం–8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా ప్రజలకు వివరించాలని అన్నారు. అర్హత లేకపోయినా జాబితాలో పేరు నమోదైన వారిని గుర్తించి, అదే నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం–7 ద్వారా అభ్యంతరం సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ కాని, అనామలీస్ గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ప్రతి నోటీసులో విచారణ తేదీ, విచారణ జరిగే ప్రదేశం, సమయాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి

ఉండేలా చూడాలని సూచించార

మిలాద్ ఉన్ నబీ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

ఎస్ ఐ రాజేష్..
మెదక్ జిల్లా వుదయం

నిజాంపేటమండల కేంద్రంలోని స్థానిక పోలీస్స్టేషన్‌లో సోమవారం ఎస్సై రాజు ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రజలు పరస్పర సహకారంతో మత సామరస్యాన్ని కాపాడుతూ పండుగను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో పీస్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లావ్యాప్తంగా 'మెగా ప్లాంటేషన్

సిద్దిపేట కలెక్టర్ కే. హైమావతి
సిద్దిపేట, ఆగస్టు 24
(వుదయం బ్యూరో)

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో మంగళవారం (ఆగస్టు 25) మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి పంచాయతీ పరిధిలో 1,000 మొక్కల చొప్పున నాటాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటడానికి ఇది సరైన సమయమని పేర్కొన్నారు. వన మహోత్సవం ద్వారా జిల్లాలో మొత్తం 17 లక్షల 68 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే 2 లక్షలకు పైగా గుంతలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మిగతా గుంతలు తవ్వి, నాటిన ప్రతి మొక్కకు తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు ప్రభుత్వ, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ఇరిగేషన్ శాఖ ఖాళీ స్థలాలలో ప్రజాప్రతినిధులు మరియు ప్రజలను భాగస్వాములను చేస్తూ మొక్కలు నాటాలని, ఈ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అదేవిధంగా వర్షాల నేపథ్యంలో దోమలు పెరగకుండా రేపు అన్ని రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పారిశుధ్య (శానిటేషన్) కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. 'టీబీ ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 780 మంది టీబీ బాధితుల వైద్యం, మందుల వాడకంపై హెల్త్ ఆఫీసర్లతో రివ్యూ చేయాలన్నారు. 'సెన్సెస్ 2027'కి సంబంధించి అందించిన ప్రొఫార్మా ప్రకారం ఆయా శాఖలు వివరాలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మెగా ప్లాంటేషన్ నిర్వహణపై తగు ఆదేశాలు జారీ చేశారు.

బిఎల్ఎ ల సమావేశం విజయవంతం చేయండి

వెల్దండ ఆగస్టు 24 (వు దయం)

వెల్దండ మండల కేంద్రంలోని కేంద్రంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్స్ నేడు ఉదయం 10 గంటలకు లో నియోజకవర్గ స్థాయి BLAలతో విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్ నాయక్ తెలిపారు సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిసి కార్యదర్శి మోతిలాల్ నాయక్, సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి తో కలిసి మాట్లాడారుఈ సమావేశానికి కల్వకుర్తి నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ కశిరెడ్డి నారాయణరెడ్డి , శ్రీ రాచమల్ల సిద్దేశ్వర్ హాజరవుతున్నారు.కావున నియోజకవర్గంలోని ప్రతి బి ఎల్ ఎ లు విధిగా సమయానికి హాజరు కావాలని మరియు జిల్లా స్థాయి మరియు మండల స్థాయి ముఖ్య నాయకులు కూడా తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు జిల్లా నాయకులు కొయ్యల పుల్లయ్య, శ్రీనివాస్, రామస్వామి ఉన్నారు

ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి

జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి
నాగర్ కర్నూల్, ఆగస్టు 24
(వుదయం ప్రతినిధి):

రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఫీజుల బకాయి బిజెపి లడాయి కార్యక్రమాన్ని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధన్నోజు నరేష్ చారి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగాధన్నోజు నరేష్ చారి మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి సుమారు రూ.15 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు మానుకుని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా పాలన సాగించాలని హితవు పలికారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని, విద్యార్థులంతా ఏకమై ఈ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు.

బిజెపి జిల్లా అధ్యక్షులు
వేముల నరేందర్ రావు
మాట్లాడుతూ...
విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తని ప్రభుత్వం గుర్తించాలని, ఈ ప్రభుత్వం విద్యార్థుల పక్షాన కాకుండా భూ బకాసురులు, మధ్యవర్తులు, అక్రమార్కుల పక్షాన పనిచేస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్నాయని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గా ప్రసాద్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీను, బీజేపీ టౌన్ అధ్యక్షులు చవ్వ ప్రమోద్ కుమార్, తాడూరు మండల అధ్యక్షులు చీల సుదర్శన్, యువ మోర్చా నాయకులు విజేందర్ రెడ్డి, రాకేష్, అనిల్, రవి రాథోడ్, భగీరథ, నిశ్వంత్, శివాజీ, మిద్దె రవి, గోనెల శ్రీశైలం, మల్లేష్, సంతోష్, సాయి సాగర్, శివకుమార్, సాయి, అరవింద్, అరుణ్ కుమార్, భరత్, లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలి

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
మహబూబ్ నగర్ ఆగస్టు24
(వుదయం ప్రతినిధి)

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో (నేడు) ఆగస్టు 25 న భారీగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు.వన మహోత్సవంలో భాగంగా జిల్లాలకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి చేసేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.
సోమవారం వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లోని వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. మంగళవారం (ఆగస్టు 25 న) వన మహోత్సవంలో భాగంగా అన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించి, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని సూచించారు.ఇటీవల కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ అనుకూల వాతావరణాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. ప్రతి మండలం, గ్రామం, పట్టణ ప్రాంతానికి స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి, రేపటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులను, పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను వ్యక్తిగతంగా ఆహ్వానించి, కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని, మొక్కల మనుగడను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, చనిపోయిన మొక్కల స్థానంలో వెంటనే కొత్త మొక్కలను నాటాలని ఆదేశించారు. నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటాలని, అవసరమైన మొక్కలను సకాలంలో తరలించాలని సూచించారు.అటవీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి మొక్కలు నాటాలని, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ ఫారెస్ట్రీని ప్రోత్సహించాలని అన్నారు. దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో కూడా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని సూచించారు. బ్లాక్ ప్లాంటేషన్ ప్రాంతాల్లో నీటి సౌకర్యం కల్పించాలని, వన మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించి, మీడియాను కూడా భాగస్వామ్యం చేయాలని మంత్రి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను, జిల్లా అధికారులు అన్ని వర్గాల ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేసి సామూహిక వనమహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్ ,అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి వెంకట్రాములు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శివసాగర్ వరద బాధితులకు చేయూతనందించిన "నందమూరి బసవ రామ తారకం ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్", 'ది ఎంబ్రియోస్ అంకురణ్'

(వుదయం హైదరాబాద్):

అస్సాం వరద బాధితులకు అండగా నిలబడి సాయం చేసినందుకుగాను 'నందమూరి బసవరామ తారకం ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్' కు కృతజ్ఞతలు తెలుపుతూ స్పందించిన అస్సాం మీడియా. అస్సాంలోని శివసాగర్ జిల్లాలో వరదల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు సాయం చేసేందుకు 'ది ఎంబ్రియోస్అంకురణ్' (The EmbryosAnkuron) ఎన్జీఓ ముందుకు వచ్చింది. ఈ కష్టసమయంలో బాధితులకు ఆహారం, దుస్తులు, నిత్యావసర వస్తువులను అందించి ఆదుకోవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. హైదరాబాద్‌కు చెందిన 'నందమూరి బసవతారకం ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్' తో కలిసి 'ది ఎంబ్రియోస్అంకురణ్' సభ్యులు కమలలోచన్ బర్మన్, దిగంత దత్తా, దులాల్ దాస్, కౌశిక్ హాలోయ్, నితుల్ బర్మన్, హరేన్ హాలోయ్, షాజమాల్ ఇస్లామ్‌లు శివసాగర్ ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ వరద బాధితులను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులకు అత్యవసరమైన బియ్యం, పప్పుధాన్యాలు, శానిటరీ, బిస్కెట్లు, దుస్తులు, ఇతర నిత్యావసర సామాగ్రిని పంపిణీ చేశారు. కష్టకాలంలో బాధితుల పట్ల మానవతా దృక్పథంతో స్పందించి ఆసరాగా నిలిచిన ఈ రెండు సంస్థల సేవలను పలువురు విశేషంగా ప్రశంసించారు.

జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటే వన మహోత్సవం

చేపట్టాలి
జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా
మహబూబ్ నగర్ ఆగస్టు24
(వుదయం ప్రతినిధి)

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల ననుసరించి నేడు మంగళవారం (ఆగస్టు 25)న జిల్లావ్యాప్తంగా భారీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశమందిరంలో జిల్లాలో సామూహికంగా మొక్కలు నాటే వన మహోత్సవం కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. మండల, నియోజకవర్గ స్థాయిలోనూ విస్తృతంగా మొక్కలు నాటాలని, ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను కార్యక్రమాలకు ఆహ్వానించాలని తెలిపారు.వ్యవసాయం, విద్య, వైద్యం తదితర అన్ని శాఖలు తమ పరిధిలో క్షేత్రస్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమాల విజయవంతానికి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో ప్రతి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వివరాలను జిల్లా స్థాయికి అందించాలని సూచించారు. కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాంరెడ్డి, జెడ్పీ సీఈఓ ఇన్‌చార్జి, డీపీఓ వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొంతన్ పల్లి గ్రామంలో ఘనంగా బోనాల పండగ

గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాంరెడ్డి.....
వుదయం న్యూస్ శి వ్వంపేట ఆగస్ట్ 24....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని కొంతన్ పల్లి గ్రామంలో సర్పంచ్ చింతల విజయ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గ్రామ దేవతలకు బోనాల పండగ నిర్వహించారు . ప్రతి ఏటా మాదిరిగానే శ్రావణమాసం సోమవారం రోజున కొంతన్ పల్లి గ్రామంలోని గ్రామదేవతలకు నేడు గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ విజయ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ. సాధారణంగా తెలుగువారి సంప్రదాయం ప్రకారం కొత్తగా పెళ్లయిన అమ్మాయి ఆషాడ మాసంలో పుట్టింటికి రావడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. అయితే నిత్య పెళ్లి కూతురైన అమ్మవారు ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో పుట్టింటికి వస్తుందని భక్తుల విశ్వాసం. అందుకే ఈ మాసం మొత్తం పుట్టింటికి వచ్చే శక్తి స్వరూపిణికి ప్రేమతో భక్తి శ్రద్ధలతో బోనాలతో పాటు సారెను కూడా సమర్పించడం వలన ఆ తల్లి తన చల్లని చూపులతో అనుగ్రహిస్తుంది. అయితే కొంతన్ పల్లి గ్రామంలో మా పూర్వీకుల విధానం ప్రకారం గ్రామ పెద్దల సలహాలు సూచనల మేరకు శ్రావణమాసం మొదటి సోమవారం మా గ్రామదేవతలకు బోనాలు. తొట్టెల . అమ్మవార్లకు ఊరేగింపుగా ఘనంగా బోనాల పండుగ చేయడం మా గ్రామము యొక్క సంప్రదాయమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కుమార్. గౌరవ సభ్యులు సంతోష్. చింతల లక్ష్మారెడ్డి. గ్రామ పెద్దలు శ్రీధర్. మధు యాదవ్. గ్రామస్. తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ సోమవారం ప్రాముఖ్యత

శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.....
వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 24....

శ్రావణమాసం సోమవారం ద్వాదశి పురస్కరించుకొని నేటి సోమవారం ప్రాముఖ్యత గురించి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ ఇలా వివరిస్తూ. ఆధ్యాత్మికతకు పండుగలకు పెట్టింది పేరు శ్రావణమాసం. ఈ మాసంలోని ప్రతి సోమవారం శ్రావణ సోమవారం. శివ భక్తులకు అత్యంత పవిత్రమైన దినంగా ప్రత్యేకతను సంతరించుకుంటుంది. ఈ రోజున భక్తులు పరమశివుడినీ ఆరాధించి ఆయన అనుగ్రహం కోసం ప్రత్యేక పూజలు వ్రతాలు నిర్వహిస్తారు. శ్రావణ సోమవారం శివుడికి ప్రీతిపాత్రమైన దినంగా భావించబడుతుంది. పురాణాల ప్రకారం దేవతలు రాక్షసులు కలిసి సముద్ర మదనం చేసిన ప్పుడు వెలుబడిన హల హలాని శివుడు లోకాలను రక్షించడానికి సేవించాడు. ఆ విష ప్రభావాన్ని తగ్గించడానికి దేవతలు ఆయనను జలాభిషేకం చేశారు. ఈ సంఘటన శ్రావణమాసంలోనే జరిగిందని చెబుతారు అందుకే ఈ నెలలో శివారాధన ముఖ్యంగా సోమవారాల్లో చేసే అభిషేకాలు పూజలకు అమితమైన ప్రాధాన్యత లభిస్తుంది. అంతేకాకుండా సోమవారం చంద్రుడికి సంబంధించిన రోజు. చంద్రుడు శివుడి తలపై కొలువై ఉండటం వల్ల సోమవారం శివుడికి అంకితం చేయబడిన దినంగా మారింది. శ్రావణ సోమవారాల్లో వేకువజామున నిద్రలేచిన భక్తులు స్నానమాచరించి శివాలయాలకు పోటెత్తుతారు. ఆలయాల శివనామస్మరణతో మార్మోగి పోతాయి. భక్తులు శివలింగానికి పాలాభిషేకం జలాభిషేకం రుద్రాభిషేకం బిల్వార్చన అభిషేక ప్రియుడైన శివుడికి ప్రత్యేకంగా బిల్వపత్రాలతో పూజలు నిర్వహిస్తారు. అనేకమంది భక్తులు రోజంతా ఉపవాసనా దీక్షలను ఆచరించి సాయంత్రం దీపారాధన చేసి శివ స్తోత్రాలను మంత్రాలను పారాయణం చేస్తారు. ఇలా నిష్టతో పూజలు చేస్తే శివుని అనుగ్రహం లభించి కోరికలు నెరవేరుతాయని ఆయురారోగ్య ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం ఈ ప్రత్యేక దినం భక్తులను ఆధ్యాత్మికంగా ఉన్నతికరించి మానసిక ప్రశాంతతను చేకూరుస్తుంది. శ్రావణ సోమవారం అనేది కేవలం ఒక పూజా దినం మాత్రమే కాకుండా భక్తి త్యాగం ఆత్మశుద్ధికి ప్రతీకగా నిలుస్తుంది అని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పోలీస్ అసోసియేషన్‌కు ఎస్పీ శుభాకాంక్షలు

సంగారెడ్డివుదయం :

నూతనంగా ఎన్నికైన జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యులు సోమవారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారంలో అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. పోలీస్ సాలరీ ప్యాకేజ్, ఆరోగ్య భద్రతతో పాటు సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సిబ్బంది సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు సమన్వయంతో పనిచేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బి. రమేష్, ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి, ఎం. రాజారామ్, జి. సంతోష్ కుమార్, కూన రమేష్, అబ్దుల్ కరీమ్, టి. వెంకటేశం, జి. శ్రీనివాస్, పి. అరుణ కుమారి, అంగోథ్ రమేష్, ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రయోజనాల కోసం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారి స్పష్టమైన స్వరం

(వుదయం హైదరాబాద్):

అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు సెక్రటేరియట్ లో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ నవీన్ యాదవ్ గారు పాల్గొన్నారు.తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కోసం చేపట్టిన అమెరికా పర్యటనను రాజకీయ కారణాలతో అడ్డుకోవడం తెలంగాణ పట్ల వివక్ష చూపడమేనని సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు స్పష్టం చేశారు.

పలుకుమీది నల్లపోచమ్మ ఆలయ రహదారి అధ్వానం

హత్నూర వుదయం ప్రతినిధి :

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని షేర్ఖాన్‌పల్లి గ్రామంలోని పలుకుమీది నల్లపోచమ్మ ఆలయానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డుపై ఉన్న గుంతల్లో నీరు చేరి బురదమయంగా మారుతోంది. దీంతో ఆలయానికి వెళ్లే భక్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై గుంతలను పూడ్చి, మరమ్మతు పనులు చేపట్టాలని గ్రామస్తులు, వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి

జహీరాబాద్, ఆగస్టు24:(వుదయం)

జహీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఎం పి డి ఓ మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులను స్వీకరించి ఆన్లైన్ లో నమోదు చేసి ఫిర్యాదుదారులకు రసీదును అందించారు. ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసి త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఎంపిడిఓ అధికారులను కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

ముందస్తు అనుమతి లేకుండా ప్రజావాణికి గైర్వాజరైన 7గురు అధికారులకు షోకాజ్ నోటీసులు
మహబూబ్ నగర్ ఆగస్టు24(వుదయం ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యత నిచ్చి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. ముందస్తు అనుమతి లేకుండా ప్రజావాణి కి గైర్హాజరైన 7 గురు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.షోకాజ్ తర్వాత గైర్హాజరైతే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలు, ఉపాధి, రహదారులు, తాగునీరు, గృహ నిర్మాణం తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు అధికారులకు సమర్పించారు.ప్రజావాణిలో 89 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదు

చిన్నంబావి మండలంలో ప్రజావాణిలో వెల్లువెత్తిన దరఖాస్తులు

శ్రీశైలం ప్రాజెక్టు 98 జీఓ ముంపు నిర్వాసితుల 40 ఏళ్లుగా ఎదురుచూపులు

చిన్నంబావి మండలం 24 (వుదయం రిపోర్టర్)

చిన్నంబావి మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన శ్రీశైలం ప్రాజెక్టు నీటిముంపు బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం చిన్నంబావి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నిర్వాసితులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. 98 జీఓ అమలు కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్న బాధితులు పెద్ద ఎత్తున దరఖాస్తులు సమర్పించడంతో ప్రజావాణి సమావేశ మందిరం కిక్కిరిసిపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వరకు అయినా పరిష్కారం కాని సమస్య శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్య దశాబ్దాలుగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటికీ పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వివిధ ప్రజాప్రతినిధులను కలిసి తమ సమస్యలను వివరించినా న్యాయం జరగలేదని పేర్కొన్నారు. 98 జీఓకు సంబంధించిన తమ హక్కులు, ఉద్యోగ అవకాశాలు, పునరావాస ప్రయోజనాలు కల్పించాలని కోరుతూ మరోసారి ప్రజావాణి వేదికగా అధికారులను ఆశ్రయించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం ఇక ప్రభుత్వ అధికారుల ద్వారానైనా మా సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో వచ్చాం అంటూ ఎంపీడీవో, తహసీల్దార్‌లకు తమ గోడు వినిపించారు.

అధికారులకు భారీగా వినతిపత్రాలు

ఈ సందర్భంగా నిర్వాసితులు ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్ లకు పెద్ద సంఖ్యలో వినతిపత్రాలు అందజేశారు. 98 జీఓను తక్షణమే అమలు చేసి అర్హులైన నిర్వాసితులకు ఉద్యోగాలు, ఇతర పునరావాస ప్రయోజనాలు కల్పించాలని కోరారు. నిర్వాసితుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు ప్రస్తుతం తమ దృష్టికి దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించిన అనంతరం జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కిక్కిరిసిన ప్రజావాణి హాలు 98 జీఓ బాధితులు, శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ప్రజావాణి సమావేశ మందిరం కిక్కిరిసిపోయింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ సంఖ్యలో దరఖాస్తులు రావడం చర్చనీయాంశంగా మారింది. తమ సమస్యకు ఈసారైనా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని నిర్వాసితులు ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్వాసిత కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో డాగోజీరావు, ఎస్ శ్రీనివాసులు, బెక్కెం కాంతాయ, గూడెం శాంతయ్య, చిన్న మద్దిలేటి, కృష్ణయ్య, రాఘవేంద్ర శెట్టి, ఎండి జహంగీర్ భాష, సత్యనారాయణ, ఉత్తరాన గౌడ్, చెల్లెపాడు నరసింహ, టి నరసింహ, నాగరాజు, జి వెంకట రాముడు, ఆనంద్, వెల్టూర్ నటరాజ్, ఎం సతీష్ యాదవ్, గూడెం వెంకటస్వామి, శేఖర్, రమేష్ సింగ్, నాగేంద్ర, రామదాస్, వెంకటరాముడు, టి కురుమయ్య, ఎండి మహబూబ్, లక్ష్మయ్య, మౌలాలి, గడ్డం నరసింహ, గడ్డం మద్దిలేటి, కే స్వాములయ్య, కాసిమ్, చిరంజీవి, ఎం వెంకటయ్య, కాశన్న, రాజు, దామోదర్ రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

సంగారెడ్డి వుదయం

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖసంగారెడ్డి, ఆగస్టు 24: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం-2026 కార్యక్రమంలో భాగంగా జిల్లాలకు కేటాయించిన మొక్కల నాటే లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుంచి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ వినయ్ కుమార్తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులు, డీఆర్‌డీఓలు, మున్సిపల్ కమిషనర్లతో వన మహోత్సవం-2026 లక్ష్యసాధనపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్యమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను అధికారులు సమన్వయంతో పనిచేసి వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. అటవీ శాఖ నర్సరీల్లో తగినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నందున, గుర్తించిన ప్రాంతాలకు అనుగుణంగా సరైన మొక్కలను ఎంపిక చేసి నాటాలని తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్క బతికేలా చూడాలని సూచించారు. పశువులు, ఇతర జంతువుల నుంచి మొక్కలను రక్షించేందుకు అవసరమైన చోట్ల ట్రీగార్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అర్బన్ ఫారెస్ట్ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ మొక్కలు పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. దేవాలయాల ప్రాంగణాల్లో ప్రత్యేకంగా ఎంపిక చేసిన మొక్కలను నాటేందుకు అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో 90 శాతం లక్ష్యం పూర్తయినప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో మొక్కల నాటే కార్యక్రమం ఆశించిన స్థాయిలో లేదని మంత్రి పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ నెల 25న (మంగళవారం) గ్రామపంచాయతీ స్థాయి నుంచి పట్టణ ప్రాంతాల వరకు సామూహిక మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లను భాగస్వాములను చేయాలని తెలిపారు.సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో వన మహోత్సవం-2026లో భాగంగా 34 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించగా, ఇప్పటివరకు 21 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో అడిషనల్ కలెక్టర్ పాండు సమీక్ష నిర్వహించారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని రానున్న రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు ఆయా శాఖలు సమగ్ర కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర ప్రభుత్వ సంస్థల పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటాలని, ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో బండ్ ప్రాంతాల్లో ప్లాంటేషన్ చేపట్టాలని, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటాలని సూచించారు. ఆగస్టు 25న ప్రతి ప్రాంతంలో విస్తృతంగా మొక్కలు నాటి, కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలను సంబంధిత అధికారులు షేర్ చేయాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. జిల్లా వన మహోత్సవం లక్ష్యాన్ని వంద శాతం సాధించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ జ్యోతి, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ప్రజావాణిలో 37 ఆర్జీలు

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్లు సంగీత, పాండు

సంగారెడ్డి, ఆగస్టు 24:-వు దయం.

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదు, వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు సంగీత, పాండు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్లు సూచించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా మొత్తం 57 ఫిర్యాదులు, వినతులు అందాయి. వీటిలో కలెక్టరేట్‌లో 37, సంగారెడ్డి డివిజన్‌లో 13, జహీరాబాద్ డివిజన్‌లో 3, నారాయణఖేడ్ డివిజన్‌లో 4 ఫిర్యాదులు, వినతులు అందాయి.అందోల్ డివిజన్‌లో ఎలాంటి ఫిర్యాదులు, వినతులు అందలేదు.ప్రజావాణిలో అందిన వినతుల్లో ప్రధానంగా రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి, పోలీస్, ఈఈఐఆర్, మున్సిపల్, ఇంటర్మీడియట్, ఎంప్లాయ్‌మెంట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి దరఖాస్తు పరిష్కారానికి తీసుకున్న చర్యలను సంబంధిత రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వానం – 11వ వర్ధంతి సభ

వుదయం మనూరు మండల



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు,మాజీ సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు,మాజీ ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,దివంగత నేత పట్లోళ్ల కిష్టారెడ్డి గారి అభిమానులు, శ్రేయోభిలాషులు అందరికీ తెలియజేయునది ఏమనగా మన ప్రియతమ దివంగత నేత, నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి,స్వర్గస్తులై 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారి స్మరణార్థం 11వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించనున్నాము.

నారాయణఖేడ్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి వారు అందించిన సేవలు, ప్రజా సంక్షేమం కోసం వారు చేసిన కృషి చిరస్మరణీయం.వారి ఆశయాలు ,ఆదర్శాలను నేటి తరానికి అందిస్తూ ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఈ వర్ధంతి సభను నిర్వహిస్తున్నాము.

తేదీ: 25082026, మంగళవారం

□ సమయం: ఉదయం 11:30 గంటలకు

□స్థలం:మా ఫంక్షన్ హాల్, నారాయణఖేడ్

కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, అభిమానులు,శ్రేయోభిలాషులు అందరూ తప్పక హాజరై స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి గారికి ఘన నివాళులు అర్పించాలని కోరుతున్నాము.

ఇట్లు

డాక్టర్ పట్లోళ్ల నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి

గాయత్రి హాస్పిటల్ లో అధిక బిల్లులపై ప్రజావాణిలో ఫిర్యాదు

నాగర్‌కర్నూల్ రూరల్, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి):

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాయత్రి ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం ప్రభుత్వ టారిఫ్ రేట్లను ఉల్లంఘిస్తూ రోగుల నుంచి అధిక మొత్తంలో బిల్లులు వసూలు చేస్తోందని పెద్దముద్దునూర్‌కు చెందిన శంకర్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఐసీయూ, ఆక్సిజన్, ల్యాబ్ తదితర సేవలకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆసుపత్రి అనుమతులు, ఫైర్ సేఫ్టీ, కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే కోణంలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

వరంగల్ లో సెప్టెంబర్ 9న ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభలు

ఈ దేశంలో దుర్మార్గమైన కులవ్యవస్థను రద్దు చేయాలి అసమానతలు లేని సమసమాజాన్ని నిర్మించాలి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇంచార్జీ కొమ్మ మస్తాన్ మాదిగ

చిన్నంబావి మండలం 24 (వుదయం రిపోర్టర్)

ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి చదువుకున్న యువ తరంతోనే నిర్మాణం చేయాలని, ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ పీడిత వర్గాల విముక్తి సైన్యంగా మార్చి మాదిగలతో పాటుగా పేద వర్గాల భవిష్యత్తు కోసం ఉద్యమించాలని అందులో భాగంగానే సెప్టెంబర్ 9న వరంగల్లో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల కమిటీల జాతీయ మహాసభను నిర్వహిస్తున్నామని ఈ సభకు అన్ని మండల కమిటీలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇంచార్జి కొమ్మవారి మస్తాన్ మాదిగ పిలుపునిచ్చారు. చిన్నంబావి మండలంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ విభాగాల ముఖ్య నాయకుల సమావేశం ప్రవేట్ హాల్ నందు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జీ దేవని రమేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కొమ్మవారి మస్తాన్ మాదిగ, మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదల కోసం మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడాలని ప్రజా సమస్యలను గుర్తించి వాటిపై ప్రజా పోరాటాలను నిర్మించి మహనీయుల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ దేశంలో దుర్మాగమైన కులవ్యవస్థ ఉండడం వల్లనే మెజార్టీగా అణగారిన వర్గాలు పేదరికంలోనే ఉన్నాయని, మన ఆర్థిక ఎదుగుదలకు అడ్డంకిగా మారిన పేదరికానికి, వివక్షతకు కారణమైన కుల వ్యవస్థను రద్దు చేయాలని, దోపిడీ, పీడన, అసమానతలు లేని సమసమాజాన్ని నిర్మించాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలను గుర్తించి ప్రజా ఉద్యమాలను నిర్మించాలని ఆ దిశగా గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ శక్తివంతంగా మలచాలని కోరారు. గ్రామ కమిటీల ఏర్పాటు విషయంలో నాయకులు నిర్లక్ష్యం వీడి వెంటనే గ్రామాల్లో పర్యటించి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని అనుబంధ సంఘాల కమిటీలను కూడా నిర్మించాలని, రాజకీయ పార్టీలతో సంబంధం లేని చదువుకున్న యువతను కమిటీల్లో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. సెప్టెంబర్ 5లోపు అన్ని గ్రామ, మండల కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేసి వరంగల్ జాతీయ మహాసభకు వివిధ మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గంధం గట్టయ్య మాదిగ, కొమ్ము చెన్నకేశవులు మాదిగ, నియోజకవర్గ ఇంచార్జీ మీసాల నాగరాజు మాదిగ, ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా కో ఇంచార్జీ లు మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, మీసాల గణేష్ మాదిగ, కత్తి కురుమూర్తి మాదిగ, వడ్డేమాన్ రామకృష్ణ మాదిగ, తగరం కాన్సిరాం మాదిగ, చారకొండ బాబు మాదిగ, నీరటి సహదేవుడు మాదిగ, దేవని మహేష్ బాబు మాదిగ, తారన్ గోపి మాదిగ, బండారి వెంకటేష్ మాదిగ, నాగపూర్ భాస్కర్ మాదిగ, బండారి ఉమేష్ చంద్ర మాదిగ, వడ్డేమాన్ నరసింహ మాదిగ, తారన్ కురుమయ్య మాదిగ, సులిగిరి శ్రీనివాస్ మాదిగ, కేతపాగా శివకృష్ణ మాదిగ, వకీల్ బాల కిష్టి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

చదువుకు సర్కారు చేయూత

క్రీడలకు షూలు.. పుస్తకాలకు బ్యాగులు!

మల్దకల్ ఆగస్టు 24 (వుదయం బ్యూరో)

విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం బాసటగా నిలుస్తోంది. చదువులో ఆర్థిక ఇబ్బందులు అడ్డుకాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ విద్యార్థులకు ఉచిత బ్యాగులు, షూలను అందజేశారు. శ్రీలతా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. చదువుతో పాటు క్రీడలూ కీలకమే ఈ సందర్భంగా శ్రీలతా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృ ద్ధికి పుస్తకాలతో పాటు ఆటలకూ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తా యని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనేలా షూలను అందిస్తు న్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు పెద్ద ఊరట కళాశాలకు నిత్యం వచ్చే విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని పుస్తకాలను రోజూ కళాశాలకు తీసుకువచ్చేందుకు నాణ్యమైన బ్యాగులను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాలను విద్యార్థులు కేవలం తీసుకోవడంతోనే పరిమితం కాకుండా వాటిని సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు.

ఉత్తీర్ణత శాతమే లక్ష్యం విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని గణనీయంగా పెంచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీలతా రెడ్డి పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టడంతో పాటు కళాశాలకు, సమాజానికి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి ఉచిత బ్యాగులు, షూలు అందిం చిన తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శికి, రాష్ట్రప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల్లో ఆనందం ఉచిత బ్యాగులు, షూలు అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ అవసరా లను గుర్తించి అందిస్తున్న సౌకర్యాలు చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగేందుకు దోహదపడతాయని తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, భాగ్యలక్ష్మి, గోవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, సుధాకర్, మాధురి, రంగస్వామి, కమలహాసన్, ఇఫ్తికర్‌తో పాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

: సిద్దిపేట కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట, ఆగస్టు 24 (వుదయం బ్యూరో)

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హతల మేరకు సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌తో కలిసి ప్రజల నుంచి వినతులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజావాణికి వచ్చే అర్జీదారుల ఫిర్యాదులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజల సమస్యలకు సంబంధించి మొత్తం 90 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్డిసి) సుదర్శన్ రెడ్డి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేడే జిల్లావ్యాప్తంగా భారీ వన మహోత్సవం

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి):

జిల్లాను మరింత పచ్చదనంతో నింపే లక్ష్యంతో మంగళవారం జిల్లావ్యాప్తంగా భారీ స్థాయిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వన మహోత్సవ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. వన మహోత్సవాన్ని ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు.

జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, గ్రామాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, రహదారుల వెంట, ఇతర అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలని ఆదేశించారు.మొక్కలు నాటడంతోనే కార్యక్రమం పూర్తయినట్లు భావించకుండా, వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, నాటిన మొక్కలు ఎండిపోకుండా నీటి వసతి, రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయడం ద్వారా అవగాహన కల్పించాలని, వ్యవసాయం, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి తదితర అన్ని ప్రభుత్వ శాఖలు తమ పరిధిలో క్షేత్రస్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి శాఖకు నిర్దేశించిన ప్రాంతాల్లో మొక్కలు నాటేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, శాఖల మధ్య సమన్వయ లోపం లేకుండా వ్యవహరించాలన్నారు.నాటిన మొక్కల ఫోటోలు, వివరాలను జిల్లా స్థాయికి పంపాలని, కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చెన్నయ్య, ఆర్డీఓ బన్సీలాల్, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాల పంపిణీ

మిరుదొడ్డి, ఆగస్టు 24, వుదయం:

విద్యార్థుల విద్యాభివృద్ధి, ఉజ్వల భవిష్యత్తును లక్ష్యంగా చేసుకుని సామాజిక సమరసత వేదిక, చేతన గ్రామీణ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం మిరుదొడ్డి మండలం అందే గ్రామంలో జడ్పీహెచ్ఎస్‌లో 200 మంది విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎన్ఎంఓ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ చదువుపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి

ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలు

ఎస్ఐఆర్‌పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

గద్వాల, ఆగస్టు 24 (వుదయం బ్యూరో)

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఆగస్టు 27న జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అధికారులను ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. నోటీసు జారీకి, విచారణకు మధ్య కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండేలా చూడాలని, నోటీసులు అందజేసిన వివరాలను ఫొటోలతో సహా బీఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. విచారణలో సమర్పించిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు.గద్వాల ఐడీఓసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసుల జనరేషన్‌ను వేగవంతం చేసి పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో సమావేశమైన అదనపు కలెక్టర్ ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించడంతో పాటు ప్రజావాణిలో అందిన అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి ర్యాంకింగ్స్‌లో జిల్లా ముందంజలో నిలిచేలా అధికారులు మెరుగైన పనితీరు కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్‌కుమార్‌రెడ్డి, రాజ్‌కుమార్, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

మండల ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు
సత్వర పరిష్కారానికి చర్యలు

నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి):

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రెండు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో చెన్నమ్మ తెలిపారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎంపీడీవో క్షుణ్ణంగా పరిశీలించి,సంబంధిత శాఖల అధికారులకు అందజేసి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చని, వాటికి త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

బీసీ కాలనీ బోనాల వేడుకల్లో
పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

జిన్నారం ఆగస్టు 24 (వుదయం ప్రతినిధి)

బొల్లారం డివిజన్ పరిధిలోని బీసీ కాలనీలో సోమవారం సాయంత్రం నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ పండుగలో బోనాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రకృతి మాతను కొలుస్తూ ఉత్సవాలను జరుపుకుంటామన్నారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను నాయకులను ఘనంగా సన్మానించారు.హాజరైన మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు హనుమంత్ రెడ్డి సాయికిరణ్ రెడ్డి శ్రీకాంత్ యాదవ్ బీరప్ప యాదవ్ నాయకులు జైపాల్ రెడ్డి గణేష్ ఉత్సవ నిర్వాహకులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల చైతన్య డిగ్రీ కళాశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన చేవెళ్ల ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి, ఎస్ఐ,సిఐ కోటేశ్వర్ రావు

చేవెళ్ల,ఆగస్టు 24 (వుదయం)

చేవెళ్ల మున్సిపాలిటీ లోని చైతన్య డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులు, సిబ్బందికి చేవెళ్ల పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎస్‌హెచ్ఓ, ఇన్‌స్పెక్టర్ కె. నరేందర్ రెడ్డి, ఎస్ఐ,సిఐ కోటేశ్వర్ రావుతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు సైబర్ మోసాల పట్ల అప్రమత్తత, ఆన్‌లైన్ భద్రతా జాగ్రత్తలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించే సమయంలో తెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు.యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 150 నుంచి 180 మంది విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల్లో సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని కళాశాల సిబ్బంది పేర్కొన్నారు.

సెప్టెంబర్ నాటికి 'వనమహోత్సవం' లక్ష్యాలు 100%పూర్తి చేయాలి

అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

సిద్దిపేట, ఆగస్టు 24 (వుదయం బ్యూరో)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వనమహోత్సవం2026' కార్యక్రమంలో జిల్లాలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాలను సెప్టెంబర్ చివరి వారం నాటికి నూరు శాతం పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవ లక్ష్యసాధనపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 56 శాతం లక్ష్యం సాధించామని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను సద్వినియోగం చేసుకుని మొక్కలు నాటే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అటవీ శాఖ నర్సరీల్లో తగినన్ని మొక్కలు సిద్ధంగా ఉన్నందున ప్రాంతాలకు అనుగుణంగా సరైన జాతులను ఎంపిక చేసి నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్క జీవించేలా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, పశువుల నుండి రక్షణగా ట్రీగార్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పట్టణ అటవీ ప్రాంతాలు, మున్సిపాలిటీలు, దేవాదాయ భూములు, ఇళ్ల ప్రాంగణాల్లో విస్తృతంగా మొక్కలు నాటేలా ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిద్దిపేట కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కే. హైమావతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్డీఓ) రమేష్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) రవీందర్ పాల్గొన్నారు.

ఆగస్టు 27న గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి

అదనపు కలెక్టర్ పాండు

సంగారెడ్డి, ఆగస్టు 24:–వుదయం

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఈ నెల 27న గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పాండు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సంగారెడ్డి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పాండు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 27న నిర్వహించే గ్రామ, వార్డు సభల్లో బీఎల్ఓలు డ్రాఫ్ట్ ఓటరు జాబితాలోని ఓటర్ల పేర్లతో పాటు ఏఎస్‌డీ జాబితాలోని ఓటర్ల పేర్లను ప్రజలకు చదివి వినిపించాలని సూచించారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన పౌరులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం6 ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు, చిరునామా, ఇతర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే ఫారం8 ద్వారా సవరణలకు దరఖాస్తు చేసుకునేలా వివరించాలని సూచించారు. అర్హత లేని వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో నమోదై ఉన్నట్లయితే, వాటిని తొలగించేందుకు ఫారం7 ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.మ్యాపింగ్ కాని, అనామలీస్‌గా గుర్తించిన ఓటర్లందరికీ నోటీసులు జారీ చేయాలని, ప్రతి నోటీసులో విచారణ తేదీ, సమయం, ప్రదేశాన్ని స్పష్టంగా పేర్కొనాలని తెలిపారు. నోటీసు జారీ చేసిన తేదీకి, విచారణ తేదీకి మధ్య కనీసం 7 రోజుల వ్యవధి ఉండేలా చూడాలని సూచించారు. నోటీసులు అందజేసిన వివరాలను బీఎల్ఓ యాప్‌లో ఫొటోతో సహా నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సభల నిర్వహణకు సంబంధించిన వివరాలను సక్రమంగా డాక్యుమెంటేషన్ చేయాలని, సభలకు సంబంధించిన ఫొటోలను బీఎల్ఓ రిజిస్టర్‌లో భద్రపరచాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా అధికారులు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఆగస్టు 27న నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియపై వివరించినట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పీఎండీడీకేవైతో వ్యవసాయ ఉత్పాదకత పెంపే లక్ష్యం

పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి.. సూచికల వారీగా పురోగతిపై నిరంతర పర్యవేక్షణ

గద్వాల ఆగస్టు 24 (వుదయం బ్యూరో)

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) ద్వారా వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో ఉత్పాదకతను పెంచేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. పంటల వైవిధ్యీకరణ, నాణ్యమైన విత్తనాల వినియోగం, సాగునీటి సదుపాయాల విస్తరణ, ఆధునిక సాంకేతికత, యాంత్రీకరణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నుంచి వ్యవసాయ, సహకార శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్ సోమవారం పీఎండీడీకేవై అమలులో ఎంపికైన జిల్లాల పనితీరు, సూచికల వారీగా పురోగతి, జాతీయ ర్యాంకులు, డేటా నమోదు, లక్ష్యాల సాధనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జోగులాంబ గద్వాల, జనగామ, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో పథకం అమలు తీరును సమీక్షిస్తూ, త్వరలో జరగనున్న ముఖ్య కార్యదర్శి సమీక్షకు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను సూచించారు.

జాతీయ ర్యాంకింగ్స్‌లో గద్వాల ముందంజ

ప్రస్తుతం పీఎండీడీకేవై జాతీయ ర్యాంకింగ్స్‌లో జోగులాంబ గద్వాల జిల్లా 27వ స్థానంలో ఉండగా, నాగర్‌కర్నూల్ 58వ, జనగామ 65వ, నారాయణపేట 68వ స్థానాల్లో ఉన్నట్లు సమావేశంలో వెల్లడైంది. అయితే ర్యాంకులు నెలనెలా మారే అవకాశం ఉన్నందున కేవలం ర్యాంకుపైనే ఆధారపడకుండా, మొత్తం 73 సూచికలలో సాధించిన పురోగతిని నిరంతరం సమీక్షించాలని అధికారులు సూచించారు.

పంటల వారీగా కార్యాచరణ ప్రణాళిక

ప్రతి జిల్లాలో ప్రధానంగా సాగు చేస్తున్న మూడు పంటలను గుర్తించి, వాటి ప్రస్తుత ఉత్పాదకత, లక్ష్య ఉత్పాదకత, దిగుబడి అంతరం వంటి అంశాలను విశ్లేషించాలని సూచించారు. నాణ్యమైన విత్తనాల లభ్యత, మెరుగైన వంగడాల వినియోగం, నీటి నిర్వహణ, యాంత్రీకరణ, రైతులకు శిక్షణ వంటి అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని పంటల వారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు.వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకుని రైతులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.

సాగునీటి వనరుల వినియోగంపై దృష్టి

ప్రస్తుతం ఉన్న సాగునీటి మౌలిక వసతులు, సృష్టించిన సాగునీటి సామర్థ్యం, దాని వినియోగం, పెండింగ్ పనులు, మైక్రో ఇరిగేషన్, డ్రిప్, స్ప్రింక్లర్ అవసరాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అవసరమైన అదనపు నిధుల వివరాలను కూడా సమర్పించాలని ఆదేశించారు.

ముఖ్య కార్యదర్శి సమీక్షకు జిల్లా ప్రొఫైల్, గతంలో సాధించిన ర్యాంకులు, ప్రస్తుత ర్యాంకు, సూచికల వారీగా లక్ష్యాల సాధన, ఆర్థిక వివరాలు, లోపాలు, తక్షణ, మధ్యకాలిక, దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

బలహీన సూచికలపై ప్రత్యేక దృష్టి

73 సూచికలను వ్యక్తిగతంగా సమీక్షించి బలహీనంగా ఉన్న సూచికలను గుర్తించి, వాటి మెరుగుదలకు లక్ష్యిత దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పీఎండీడీకేవై విజయవంతానికి సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని, రాష్ట్రస్థాయిలోని 11 శాఖల అధికారులను భవిష్యత్ సమీక్షల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు.జోగులాంబ గద్వాల జిల్లా ప్రస్తుతం నాలుగు జిల్లాల్లో ముందంజలో ఉన్నందున ఇక్కడ అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఇతర జిల్లాలతో పంచుకోవాలని సమావేశంలో సూచించారు. మిగిలిన జిల్లాలు తమ బలహీనతలను గుర్తించి సూచికల వారీగా లక్ష్యిత చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.గద్వాల ఐడీఓసీ నుంచి అదనపు కలెక్టర్ నర్సింగరావు సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులకు పీఎండీడీకేవై అమలుపై తగిన సూచనలు చేశారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్‌కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణికి 66 ఫిర్యాదులు.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: అదనపు కలెక్టర్ మధు మోహన్

గద్వాల, ఆగస్టు 24 (వుదయం కరస్పాండెంట్)



ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఆర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావుతో కలిసి ప్రజల నుంచి 66 ఆర్జీలను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మధు మోహన్ తెలిపారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలోనూ ఆర్జీల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, ప్రతి వారం మండల అధికారుల నుంచి పరిష్కారంపై నివేదికలు తీసుకుని సమీక్షించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.ఆర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎస్ఐఆర్, సెన్సస్‌పై ప్రత్యేక దృష్టి

జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా పరిధికి సంబంధించిన సెన్సస్ నివేదికలను సంబంధిత శాఖలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ సేవలను ప్రజలకు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న చైర్ పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్

శంకర్ పల్లి ఆగస్టు 24 (వుదయం)

శంకర్ పల్లి పట్టణంలో బి డి ఎల్ చౌరస్తా సమీపంలోనీ కాలనీలో నాలుగు రోజులుగా శ్రీ పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు జరిగాయి. శంకర్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్. ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి లు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు చేకూర్త గోపాల్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మడపతి చంద్రమౌళి, నాయకులు కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శ్రావణమాస శోభ

.అన్నదానం నిర్వహించిన శంకర్‌పల్లి ప్రముఖ వ్యాపారవేత్త గండేటి స్వరూప శ్రీరాములు గౌడ్..

శంకర్ పల్లి ఆగస్టు 24 (వుదయం)

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థాన సంచాలీత శ్రీ రాజరాజేశ్వరి సమేత బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం రెండవ సోమవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి, స్వామి వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శంకర్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గండేటి స్వరూప శ్రీరాములు గౌడ్, బుల్కాపురం శ్రీశైలం రెడ్డి, కోనాపురం వడ్ల నరసింహ చారి, మందపాటి సత్యనారాయణ రెడ్డి, కృపానంద్ (హైదరాబాద్), ఇంద్రసేన అనూష్ (చేవెళ్ల) అన్నదానం నిర్వహించారు. అన్నదాతలకు ఆలయ నిర్వాహకులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, స్వామివారి చిత్రపటాలను బహుకరించారు.కార్యక్రమంలో హెచ్ పి గ్యాస్ డీలర్ శ్రీదేవి, రుక్మిణి జగదీశ్వర్ గౌడ్, సావిత్రి సత్యనారాయణ గౌడ్, రఘు లతా గౌడ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు మండలంలో యథేచ్ఛగా బెల్ట్‌షాపులు

గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ మద్యం విక్రయ కేంద్రాలు

బిచ్చలవిడిగా బెల్ట్ షాపులు

అధికారుల పర్యవేక్షణపై ప్రజల ప్రశ్నలు

నంగునూరు, ఆగస్టు 24 వుదయం

నంగునూరు మండలంలో బెల్ట్‌షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ మద్యం విక్రయ కేంద్రాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని నంగునూరు గ్రామానికి చెందిన రాగుల కనకయ్య ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.సోమవారం నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో అనధికారికంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని కనకయ్య ఆరోపించారు. ఎలాంటి నియంత్రణ లేకుండా మద్యం విక్రయాలు సాగుతుండటంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మద్యం కొనుగోలు చేసే వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తున్నారని, దీంతో వారి జేబులు గుల్ల అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో బెల్ట్‌షాపులు పెరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షించడం లేదనే భావన ప్రజల్లో నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించి, మండలంలోని బెల్ట్‌షాపులపై సమగ్ర విచారణ నిర్వహించాలని కోరారు.

అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

బెల్ట్‌షాపుల నిర్వహణకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లయితే వాటిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కనకయ్య డిమాండ్ చేశారు. గ్రామాల్లో మద్యం విక్రయాలపై నిరంతర తనిఖీలు నిర్వహించి, అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కేంద్రాలను గుర్తించాలని కోరారు. అధికారులు కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే స్పందించకుండా, ముందస్తు పర్యవేక్షణతో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. బెల్ట్‌షాపుల వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే మండలంలోని మద్యం విక్రయాలపై స్పష్టత వస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులు

నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 9 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు 5, హౌసింగ్ శాఖకు 2, పంచాయతీ రాజ్ శాఖకు 1, ఎక్సైజ్ శాఖకు 1 దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు.అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తామని, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు. ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తామని, గ్రామాల్లో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

గ్రామాల్లో పర్యవేక్షణ పెంచాలి

ఇదిలా ఉండగా, కొండంరాజుపల్లి గ్రామంలో జనావాసాల మధ్య గొర్రెల పాకల ఏర్పాటుపై తిరుపతి అనే గ్రామస్తుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దుర్వాసన, ఈగలు, దోమల కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో బెల్ట్‌షాపుల వ్యవహారం, గ్రామాల్లో పారిశుద్ధ్యం, ప్రజారోగ్య సమస్యలపై సంబంధిత శాఖలు సమన్వయంత